నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శుక్రవారం 18 ఏప్రిల్ 2025 : పేజీలు 8

## పోలీస్‌స్టేషన్‌లో యువకుడు
# అనుమానాస్పద మృతి



### ఆత్మహత్య.. కడుపు నొప్పా?

కడప క్రైం - మేజర్ న్యూస్

కడప రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కడప నకాష్ వీధికి చెందిన షేక్ సోను (23) జులాయిగా తిరిగేవాడు. ఇతనిపై గతంలో రెండు గంజాయి కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం పోలీసులు గంజాయి కేసులో సోను అదుపులోకి తీసుకొని రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. రాత్రి ఉన్నఫలంగా సోనుకు కడుపు నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్ళినట్లు తెలుస్తోంది. మిగతా 2పేజీలో



ప్రొద్దుటూరులో
## 16 కేజీల బంగారం పట్టివేత

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలో వన్ టౌన్ పోలీసులు గురువారం వాహనాల తనిఖీ లో భాగంగా దాదాపు 16 కేజీల బంగారు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై వన్‌టౌన్ సిఐ రామ కృష్ణారెడ్డి తెలిపిన సమాచారం మేరకు.. స్థానిక రామేశ్వరం బైపాస్ రోడ్డులో తన ఆధ్వర్యంలో వన్‌టౌన్ పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భాగంగా ప్రొద్దుటూరు నుంచి తాడిపత్రి వైపునకు వెళ్తున్న కారును తనిఖీ చేయగా అందులో బంగారు అభరణాలను గుర్తించామని తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా హైదరాబాద్‌కు చెందిన అనుమోల్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ కోసం తీసుకుని వస్తున్నామని తెలిపారని, ఈ ఆభర ణాలను ఆదాయపన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి జీఎస్టీ అధికారులకు అప్పగించామని వివరించారు.



## అరటి రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం
(వార్త 5లో..)

నష్టపోయిన రైతులకు వెంటనే ఆదుకోవాలి
ఎంపీ అవినాష్‌రెడ్డి



- రూ.95 కోట్ల ఉపాధి నిధుల బిల్లుల పెండింగ్
- ఇప్పటికే అదనపు పనిదినాల్లో జిల్లాకు అన్యాయం
- రూ.100 కోట్ల నిధులకు గండి
- 2025-26 ఆర్థిక ఏడాదిలోనూ పెరగని నిధుల కేటాయింపు
- రూ.409.33 కోట్లతో సరిపెట్టిన జిల్లా అధికారులు
- అదనపు నిధులు కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు లేవు

# ఉపాధికి.. మొండి!



కడప బ్యూరో - మేజర్ న్యూస్

అధికారుల నిర్లక్ష్యం పాలకుల ఉదాసీనత జిల్లా ప్రజలకు శాపంగా మారుతోంది. ఉపాధి అవకాశాలను దారుణంగా దెబ్బతీస్తోంది. కరవు మండలాల జాబితాలో కడప లేకపోవడంతో అదనపు ఉపాధి హామీ కింద జిల్లాకు చోటు దక్కలేదు. రాయలసీమలోని అన్ని జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించి ప్రత్యేక నిధులను విడుదల చేసి, 50 రోజుల అదనపు ఉపాధి పని దినాలను పెంచింది. అయితే కడప జిల్లాకు మొండి చేయి లభించింది. దాదాపు రూ.100 కోట్ల నిధులకు గండి పడింది. లక్షల మంది కూలీలకు ఉపాధి పని దినాలు దూరమయ్యాయి. ఇదంతా కేవలం కరవు మండలాలకు సంబంధించి జిల్లా అధికారులు 2024 సెప్టెంబర్ - అక్టోబర్ లో పంపిన నివేదికలే కారణమని స్పష్టంగా తెలుస్తోంది. మరోవైపు కేంద్రం రూ.96 కోట్లు చెల్లింపులు నిలిపివేసింది. ఫలితంగా ఫిబ్రవరి మొదటి వారం నుంచి నేటి వరకు సుమారు 10 వారాలుగా ఉపాధి హామీ పనులకు చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. ఉపాధి కోసం గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస వెళ్ళకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. (వార్త 2లో..)





## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురు పూజ మహోత్సవములు
(వార్త 4లో..)

## నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి
కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి
(వార్త 4లో..)

# ఉపాధికి మొండి!

కడప బ్యూరో - మేజర్ న్యూస్ రాష్ట్రంలోని కరువు పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ప్రకటించిన కరువు మండలాల్లో ఉపాధి పని దినాలు పెంచుతూ కేంద్రం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో రాయలసీమలోని అన్ని జిల్లాలకు అవకాశం కల్పించినా కడపకు మాత్రం మొండి చేయి చూపింది. జిల్లాను కేంద్రం పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. పొరుగున ఉన్న సత్యసాయి, అన్నమయ్య, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో ఖరీఫ్-2024 కరువు ప్రభావిత 54 మండలాల్లో ఉపాధి పథకంలో అదనపు పని దినాల కోసం కేంద్రం ఆమోదించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ పేర్కొంది. ఈ జిల్లాల్లోని కరువు మండలాల్లో ఉపాధి పని దినాలు 150 రోజులకు పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే 100 పని దినాలు వినియోగించుకున్న కుటుంబాలు మిగతా 50 రోజుల పని దినాలు ఉపయోగించుకోవచ్చు. కానీ కడప జిల్లాకు అవకాశం లేకపోయింది. దీనికి అధికారుల నిర్లక్ష్యం పాలకుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. వాస్తవానికి.. జిల్లాలోని 36 మండలాలలో ఖరీఫ్ సీజన్ లో 77,189 హెక్టార్ల మేర పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. కానీ వర్షాభావం కారణంగా కేవలం 33,281 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. 44.26 శాతం మాత్రమే జిల్లాలో పంటలు సాగు చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. అంటే 43,908 హెక్టార్లలో పంట సాగుకు నోచుకోలేదు. సాగైనా వేరుశనగ, మినుము పంటలు తీవ్ర వర్షాభావవంతో దెబ్బతిన్నాయి. సీజన్ ప్రారంభంలో జూన్ మొదటి రెండు వారాలు మాత్రమే జిల్లాలో బాగా వర్షాలు కురిశాయి. జూన్ సాధారణ వర్షపాతం 68.2 మి.మీ. కాగా.. ఆ నెలలో ఏకంగా 139.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. మొదటి పక్షం రోజుల్లోనే వర్షం కురిసింది. తరువాత చెప్పుకోదగ్గ వర్షం నమోదు కాలేదు. జూలైలో వర్షాభావం వెంటాడింది. జూలైలో సాధారణ వర్షపాతం 98.5 మి.మీ. కాగా కేవలము 55 మి.మీ మాత్రమే కురిసింది. ఆ నెలలో 44.2 శాతం లోటు వర్షపాతం నమోదయింది. ఇక ఆగస్టు విషయానికి వస్తే 120 మి.మీ వర్షపాతం కాగా 92 మి.మీ కురిసింది. 23.3 శాతం లోటు వర్షపాతం నమోదయింది. ఇక సెప్టెంబర్ విషయానికి వస్తే సాధారణ వర్షపాతం 74.7 మి.మీ కాగా కేవలం 28.3 మి.మీ వర్షం కురిసింది. ఆ నెలలో ఏకంగా 62.1 శాతం లోటు వర్షపాతం జిల్లాలో నమోదయింది. ఇలా మొత్తం ఖరీఫ్ సీజన్ లోటు వర్షపాతంతోనే ముగిసింది. వర్షపాతం విషయంలో ఇంత దారుణమైన గణాంకాలు నమోదైన అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. ఖరీఫ్ సాధారణ వర్షపాతం మొత్తంగా తీసుకున్న 361.3 మి.మీ కురవాల్సి ఉండగా కేవలం 310.2 మి.మీ మాత్రమే కురిసింది. అంటే 14.1 శాతం లోటు వర్షపాతం నమోదైంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు, వర్షపాతం నమోదు, భూమిలో తేమశాతం, భూగర్భ జలాల పరిస్థితి తదితర కేంద్రప్రభుత్వమార్గదర్శకాలకు అనుగుణంగా కరువు మండలాల ఎంపిక జరుగుతుంది. వీటికి అనుగుణంగా జిల్లా అధికారులు నివేదిక పంపడంలో విఫలమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. లోటు సాధారణ వర్షపాతం నమోదైనా, సాగు విస్తీర్ణం 44 శాతానికే పరిమితమైనా, సాగైనా పంటలు పూర్తిగా ఎండిపోయినా, భూగర్భ జలాలు అడుగంటినా అధికారులు మాత్రం పట్టించుకోలేదు. ఈ వివరాలను ప్రభుత్వానికి తెలపడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో ఖరీఫ్ సీజన్-2024కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎంపికచేసిన కరవు మండలాల జాబితాలో కడపకు మొండిచేయి చూపారు.

**రూ.100 కోట్లకు పైగా నిధులకు గండి..**

కడప జిల్లాలోని 36 మండలాలలో 1,91,458 జాబ్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1.42,767 కుటుంబాలలో 2,25,507 మందికి 64,87,866 పని దినాలు కల్పించినట్లు తెలుస్తోంది. రూ.284.24 కోట్ల మేర ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. రోజువారి రూ.260 సరాసరిన కూలి గిట్టు బాటు అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. 5158 కుటుంబాలు ఇప్పటికే 100 రోజుల పని దినాలను కూడా పూర్తి చేసుకున్నాయి. అదనపు నిధులు ఏవీ జిల్లాకు కేటాయించడంతో 2024 బడ్జెట్ రూ.400 కోట్ల కేటాయింపుల తరహాలోనే 2025-26 లో రూ.409.33 కోట్ల బడ్జెట్ ప్రణాళికతో సరిపెట్టింది. న్యాయబద్ధంగా జిల్లాకు రావలసిన అదనపు 50 రోజుల పని దినాలను ప్రభుత్వం కల్పించి ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉండేది. రూ.100 కోట్లకు పైగా నిధులు అదనంగా జిల్లాకు మంజూరయ్య అవకాశం ఉండేది. కానీ కేంద్రం ప్రకటించిన అదనపు పని దినాలు జాబితాలో కడపకు చోటు దక్కలేదు. ఫలితంగా జిల్లా ప్రజలు ఉపాధి అవకాశాలను కోల్పోవడంతో పాటు అభివృద్ధికి కూడా విఘాతం ఏర్పడనుంది. ఉపాధి కోసం గ్రామీణ ప్రజలు వలస బాట పట్టక తప్పదు. కరువు మండలాల ప్రకటన సమయంలో జిల్లా ప్రజాప్రతినిధులు సైతం దీనిపై పెద్దగా ఒత్తిడి చేసిన సందర్భాలు లేవు. అధికారులు చెప్పిన మాటలకే తల ఊపి మౌనం వహించారు. దాని ఫలితం స్పష్టంగా కనిపిస్తోంది. ఉపాధి హామీ పథకం నిధులు, రైతులకు పంటల భీమా విషయంలో తీరని నష్టం జరిగిందని చెప్పవచ్చు.

**రూ.96 కోట్లకుపైగా నిధులు నిలుపుదల..**

2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 15 నాటికి 31,456 కుటుంబాలకు చెందిన 43,026 మందికి ఉపాధి హామీ పనులు కల్పించింది. కడప కర్నూలు కాలువకు నీటి సరఫరా నిలుపుదల, వేసవి సీజన్లో పక్కాగృహాల పనులు, 707 పశువుల తొట్ల పనులు ఊపందుకునే అవకాశాల నేపథ్యంలో రోజుకు లక్ష మంది కూలీల చొప్పున ఉపాధి హామీ పనులకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాకు సంబంధించి లేబర్ వేజెస్ కింద రూ.71 కోట్లు, మెటీరియల్ వేజెస్ కింద రూ.25 కోట్లు వెరసి రూ.96 కోట్లు చెల్లింపులు నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో ఫిబ్రవరి మొదటి వారం నుంచి నేటి వరకు సుమారు 10 వారాలుగా ఉపాధి హామీ పనులకు చెల్లింపులు నిలిచిపోయాయి. ఫలితంగా జిల్లాలోని చాలా మండలాల్లో ఉపాధి కూలీల హాజరులో అంతంత మాత్రంగానే కొనసాగుతోంది. ఉపాధిహామీ బిల్లుల చెల్లింపుల ప్రక్రియ ఊపందు కుంటేనే ఉపాధి హామీ పథకం కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే అదనపు పనిదినాలను కొల్పో యిన జిల్లాకు పూర్తి చేసిన పనులకైనా సకాలంలో బిల్లులు విడుదల చేయాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# విద్యుత్ ఛార్జీలను పెంచడం దారుణం

కడవ టౌన్ - మేజర్ న్యూస్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యుత్ ఛార్జీల పెంపుతో పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కరెంట్ ఛార్జీలు పెంచమని ప్రగల్భాలు పలికారని అన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచారంటూ గగ్గోలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వస్తువుల రెట్లు అమాంతంగా పెరిగిపోయాయని అన్నారు. రూ.6450 కోట్లు గత డిసెంబర్లో పెంచారు.. మళ్ళీ ఇప్పుడు 9 వేల కోట్ల రూపాయలు ఛార్జీలు పెంచారని అన్నారు. రూ.15 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజల్, రిజిస్ట్రేషన్, విద్యుత్ అన్ని రంగాల్లో రేట్లను పెంచారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అతి తక్కువ కాలంలో ఎవరు అప్పు చేయలేదన్నారు. అప్పులు తెచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయలేదు.. అభివృద్ధి చేయలేదన్నరు. ట్రూఅప్ చార్జీల పేరుతో డబల్ ఛార్జీలు వేస్తున్నారన్నారు. ఛార్జీల పేరుతో ప్ర దోచుకుంటున్నారు. పెం చిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమా చేశారు. లేకుంటే వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద పులిసునల్, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లను సద్వినియోగం చేసుకోవాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ తెలిపారు. గురువారం రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 2009 ఆర్టీఈ చట్టం విద్య హక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు వెనుకబడిన వర్గాల వారికి 25% ఉచిత సీట్లు కల్పిస్తూ ఈనెల 15 నుండి మే 12 వరకు సంబంధిత గ్రామ సచివాలయా ల్లో వార్డు సచివాలయాల్లో అప్లై చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని దీనిని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించి ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఒకటో తరగతిలో చేర్పించి మంచి భవిష్యత్తు కల్పించి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పోలీస్ స్టేషన్‌లో యువకుడు అనుమానాస్పద మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. కానీ సోను పోలీస్ స్టేషన్‌లోని బాత్రూంలో తన చొక్కాతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. కానీ పోలీసులు ఆ విషయాన్ని ధ్రువీకరించలేదు. మృతుడి తల్లి మాత్రం తన కుమారుడు కడుపు నొప్పితోనే చనిపోయాడని మీడియా కు వెల్లడించారు. ఆత్మహత్య చేసుకున్నాడా లేదా కడుపునొప్పితో మృతి చెందాడా అనేది తెలియ రావడం లేదు. పోలీసులు మాత్రం ఏ విషయాన్ని స్పష్టం చేయడం లేదు.

## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య

కడప టౌన్ - మేజర్ న్యూస్ కమలాపురం నియోజకవర్గం పరిధిలోని 23 మందికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణి చేశారు. గురువారం కడప నగర సమీపంలోని బిల్టాప్ పుత్తా ఎస్టేట్ టీడీపీ కార్యాలయం లో ఈ కార్యక్రమం జరిగింది. కమలాపురం నియోజకవర్గం ఆరు మండలాల బాధితులు 23 మందికి రూ 18.37 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృతనిశ్చయంతో ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్నింటా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి చెప్పారు.

**ENDOWMENTS DEPARTMENT**
**SRI SIVALAYAM TEMPLE**
**Nakkaladinne (V), Chapadu (M), Kadapa District**

**e-Procurement Tender**

**NIT No.TTD-65022(31)/33/2023-EE-XI SEC Dt:31.01.2024**

E-Tenders are invited through the e-Procurement portal for the Completion of Balance Work of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.

**TRUSTEE**

# మున్సిపల్ కార్మికుల సమస్యలపైన స్పందించని కూటమి ప్రభుత్వం : సిఐటియు




జమ్మలమడుగు మేజర్ న్యూస్: పట్టణంలోనీ అంబేద్కర్ సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ నిరసన తెలిపిన మున్సిపల్ నాయకులు కమిటీ సభ్యులు. అనంతరం సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్, అధ్యక్షులు జి.ఏసుదాసు మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎస్. శేఖర్ మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర నాయకులు గత పది నెలల నుండి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తీర్చాలనిఅనేకసార్లు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగినప్ప టికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో తప్పని పరిస్థితిలో మూడు రోజుల నుండి ఉద్యమాలు చేస్తున్నా మన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే పారిశుద్ధ్య కార్మికుల బ్రతుకులలో వెలు గులు నింపుతారని అనుకున్నాం.కానీ ప్రైవేటు వ్యక్తుల కోసం కార్మికుల నెత్తిన నిప్పుల కుంపటి పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరంతా నిద్ర లేవక ముందే రోడ్లన్నీ ఊడ్చి పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు. రాష్ట్ర ప్రభుత్వం మాకు ఇస్తున్న గిఫ్ట్ ఇది మమ్మ ల్ని పర్మినెంట్ చేయకపోవడంమరియు మాసమస్యలు పట్టించుకోక పోవడం ఇతర ఉద్యోగస్తుల కంటే ముందే 60ఏళ్లకు ఇంటికి పంపిం చడం మధ్య దళారీల చేతిలో మాభవిష్యత్తు పెట్టడం ఇవన్నీ చేస్తున్న రాష్ట్రప్రభుత్వాన్ని చూసి నవ్వాలో ఏడవలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలం గా స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి. 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. పారిశుద్ధ్య కార్మికులు రిటైర్మెంట్ అనంతరం నెలకు పదిరూపాయలు పింఛన్ ఇవ్వాలి. ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు పనిముట్లు, యూనిఫార్మ్ ఇవ్వాలి.మరిన్ని సమస్యలు గుర్తించి ప్రభుత్వమే సత్వరం పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మైఖేల్, పుల్లయ్య, మధు, ఓబులేసు కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉద్యోగ.కార్మికుల సమస్యల సత్వరమే పరిష్కరించాలి

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి

## మున్సిపల్ ఉద్యోగ.కార్మికుల అధ్యక్షుడు శ్యాం ప్రవీణ్



బద్వేల్ మేజర్ న్యూస్ మున్సిపల్ ఉద్యోగ- కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యాం ప్రవీణ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను తాము అధికారంలోకి వస్తే కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచుతామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆప్కాస్ సంస్థను రద్దుచేసి, ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పగించే కుట్రపూరితమైన విధానాన్ని అమలు చేసేందుకు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పునరాలోచన చేసుకొని కార్మికులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని, గత రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్,దాహన సంస్కారాల నిధి పెంపు,రిటైర్మెంట్ వయసు పెంపు, ఎక్స్గ్రేషియా పెంపు, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపు అంశాలకు జీవోలు జారీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం ప్రభుత్వానికి తగదని,చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఎక్స్గ్రేషియా మరియు ఉపాధి కల్పించాలని, 60 సంవత్సరాలు నిండాయనే సాకుతో బలవంతంగా విధుల నుండి నిలుపుదల చేయడాన్ని విరమించు కోవాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్ట్- అవుట్సోర్సింగ్ కార్మికులను కూడా 62 సంవత్సరాలకు పదవీ విరమణ చేయాలని, పదవి విరమణ చేసేటప్పుడు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల రూపాయలు చెల్లించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కోవిడ్ -19 అదనపు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్త 16రోజుల సమ్మె కాలానికి జీతం చెల్లించాలని, పెరుగుతున్న పట్టణ జనాభా విస్తీర్ణం దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచాలని మరియు తదితర సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని లేని పక్షంలో రానున్న కాలంలో స్థానికంగా నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేలు ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్ కార్మికులు చిన్నరాజు,బాబు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




# పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

## ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లులో భాగంగా లోక్ సభలో ప్రవేశపెట్టి పాస్ చేయించుకున్న పెన్షన్ సవరణబిల్లుతో కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు పెనుప్రమాదం తప్పదని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు. గురువారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్తును నడిరోడ్డుపాలు చేసే సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేయమని ఉద్యోగులు గత పదిహేనేళ్లుగా నెత్తీ,నోరు కొట్టుకుంటుంటే, ఇప్పుడు అది చాలదన్నట్లుగా పెన్షన్ దారుల నోట్లో మట్టికొట్టే విధంగా పెన్షన్ సవరణ బిల్లును అమలులోకి తెచ్చే ప్రయత్నాలు చేయడం అన్యాయమన్నారు. ఇదే అమలైతే కేంద్రప్రభుత్వ పెన్షన్ దారులందరికీ పీఆర్సీలు వర్తించక,పదవీవిరమణ చెందే రోజున ఎంత పెన్షన్ అయితే తీసుకుంటున్నారో, జీవితాంతం అదే పెన్షన్ తో బతుకు బండి నడపాల్సిన దీనావస్థలోకి వెళ్లక తప్పదన్నారు. ఈ సవరణ బిల్లు రాజ్యసభకు వెళ్ళనుందని,అక్కడ కూడా పాసయితే అది చట్టం అయి 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,65 లక్షల మంది పెన్షనర్లకు ఉరితాడు అవడం ఖాయమన్నారు. కోట్లాది మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, భీమా, బ్యాంకు తదితర అన్నిరంగాల ఉద్యోగులకు, పెన్షనర్లకు కూడా ఉరితాడు అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, రాష్ట్రకమిటీ కన్వీనర్లు జి.శివారెడ్డి, సుబ్రమణ్యం, రాష్ట్రకౌన్సిలర్. చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, రాజశేఖర్,వేంపల్లె రీజనల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి,రీజనల్ కోకన్వీనర్ రమణ,మండల బాధ్యులు పుల్లయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# మహిళ ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహిళ ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలని డిపో కమిటీ నాయకుడు భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. ఏ.పి.పి.టి.డి (ఆర్టీసీ) ఉద్యోగుల సమస్యల కొరకు గురువారం ఎన్.ఎం.యు.ఏ నాయకులు ఉద్యోగులు ఆర్టిసి గ్యారేజీ ఆవరణంలో ప్లే కార్డు ల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మూడవసారి ప్లకార్డుల ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగుల ఉద్యోగ భద్రత 1/2019 సర్కులర్ ను అమలు చెయ్యాలన్నారు. అక్రమ సస్పెన్షన్లను, అక్రమ రిమూవల్స్, ఆపాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని తెలిపారు. గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. మహిళ ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలన్నారు. నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఈ.హెచ్.ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని అమరు పరచాలని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనాలన్నారు. 114 జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సును 150 నుంచి 400 వరకు చెల్లింపు చేయాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమస్తపరంగా వేతనాలు చెల్లించాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీలో ఉన్న విధానాన్నే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలన్నారు. తీవ్రమైన అనారోగ్య కారణం కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలని తెలిపారు. ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈ.ఓ.ఎల్ మంజూరు చెయ్యాలని తెలిపారు. పారదర్శకమైన ట్రాన్స్ఫర్స్ పాలసీని అమలు చేయాలన్నారు. ఆఫీస్ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలన్నారు. అనంతరం డిపో ఆవరణంలో ప్లే కార్డులతో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కంపెనీ నాయకులు వై ఆర్ కె రెడ్డి సూర్యనారాయణ, గ్యారేజ్ సెక్రెటరీ అశోక్ కుమార్, జోనల్ నాయకులు, డిపో నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ భాషాకు సత్కారం



పులివెందుల మేజర్ న్యూస్ నామినెటెడ్ స్టేట్ హజ్ హౌస్ కమిటీ మెంబర్‌గా నియామకమైన షేక్. మహబూబ్ బాషాని తన స్వగృహం నందు తెలుగు తమ్ముళ్లు మైనార్టీ యువకులు అల్లా ఆశీస్సులతో నమాజ్ టోపీ తొడిగి పూలమాల, శాలువాతో సత్కరించి అభినందనలు తెలపడం జరి ాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షేక్ మహబూబ్ బాషా గత కొన్ని సంవత్స రాలుగా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఎన్నో పదవులు పొంది ఇప్పుడు మళ్లీ హజ్ కమిటీ మెంబర్గా నియామకం కావడం పట్ల వారిని సత్కరించుకోవడం సంతోషాన్ని కలిగిస్తోందని ఇలాంటి పదవులు మరెన్నో పొంది ప్రజలకు సేవలు అందించే విధంగా అల్లా దీవెనలు అందించాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు. కార్య క్రమంలో పట్టణ తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్.సమద్ మరియు టి.ఎన్.ఎల్. ఎఫ్ షేక్. అక్రమ్, మహబూబ్ భాషా, హుస్సేన్, షరీఫ్, ఖలీద్, ఇర్ఫాన్, సాల్మాన్, ఫయాజ్, మస్తాన్, ఖాదర్ మరి కొంత మంది మైనార్టీ యువకులు కలిసి మహబూబ్ భాషా కి అభినందనలు తెలపడం జరిగింది.

# రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ కరీముల్లా



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ కరీముల్లా ను నియమించినట్లు ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ అనే సంస్థ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతుం దని, సమాచార హక్కుచట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి లోకాయుక్త, మానవ హక్కుల పై ప్రజలను చైతన్య పరచాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు కృషి చేయాలని బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిముల్లా మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం తన వంతు కష్టపడి పనిచేస్తానని,చట్టాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సాయశక్తులా కృషి చేస్తామని ఎక్కడ అవినీతి, అక్రమాలు, అన్యాయాలు జరిగినా ప్రజల ప్రక్షాన నిలబడి వెన్నంటి వుండి న్యాయం కోసం పోరాటం చేస్తానని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రం లాంటిదని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీతినిజాయితీగా న్యాయబద్ధంగా వ్యవహరిస్తానని, పేదలకు న్యాయం జరిగేలా చూస్తానని,రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ ని ప్రజల్లోకి తీసుకువెళ్తానని అన్నారు.

# పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లాలి : సిడిపిఓ వి. సునీత

వేంపల్లి, మేజర్ న్యూస్: ఐసీడీఎస్ వేంపల్లి ప్రాజెక్ట్ పరిధి లోని అంగన్వాడి కార్యకర్తలకు ఈ రోజున సమావేశంను ఏర్పాటు చేసి పౌష్టికాహార పక్షోత్సవాలలోని అతి ముఖ్యమైన 4విషయాలను లబ్ధిదారు లైన, గర్భవతులకు,బాలింతలకు, కుటుంబ సభ్యులకు తెలియ చేయాలని చెప్పారు. 1) 1000 రోజుల సంరక్షణ: గర్భవతి నమోదు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయస్సు గల 1000 రోజుల పట్ల తల్లి,బిడ్డ పట్ల అంత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పోషణ మరియు ఆరోగ్య పరమైన చర్యలను చేపట్టాలని మానసిక వత్తిడిని దూరం చేసే యోగా, మెడిటేషన్, అలాగే సాయం కాలం నడక గురించి కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. 2) అతి తీవ్ర లోప పోషణ పిల్లలకు కమ్యూనిటీ నిర్వహణ ఏ విధంగా ఉండాలనే విషయాలు ముఖ్యంగా బిడ్డకు ఆకలి ఉన్నదా లేదా అని పరీక్ష డాక్టర్ గారిచే చేయించడం, అనారోగ్య సమస్యలను డాక్టర్ గారిచే గుర్తించి వాటికి ట్రీట్మెంట్ పొందటం అలానే న్యూట్రిషన్ రీహాబిలిటేషన్ సెంటర్, కడపకు రెఫర్ చేయటం తెలియ జేయాలని చెప్పారు. 3) ఊబకాయ సమస్య పిల్లలలో ఉత్పన్నం అవుతున్నందున తల్లులు పిల్లల ఆహారం పట్ల ముఖ్యంగా తీపి పదార్థాలు, పిజ్జాలు, గోబీ , కూల్ డ్రింక్స్ , బిస్కెట్స్, చిప్స్ వంటి పిండి పదార్థాలు ఎక్కువగా ఉన్న వాటిని పిల్లలకు దూరంగా ఉంచాలని చెప్పడమైనది. 4) పోషణ ట్రాకర్ ఆప్ లో లబ్ధిదారులే స్వయంగా వారి పేర్లను నమోదు చేసుకోవటం, తల్లి మరియు పిల్లల పోషణ స్థాయిని చూసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కలిగించిందని కాబట్టి అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.



# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురు పూజ మహోత్సవములు

## మే నెల 4 నుంచి 9 వరకు 7న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్రమైన సుదినం 8న శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి బ్రహ్మరథోత్సవం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ శ్రీ మద్దరావలయ విభూషణ విరజనంబును, నిఖిల కలుష హరణంబును, సుర మునిగన సేవితంబును, ఉత్తంగ గోపుర శిఖరాలయ మండప ప్రాకార మధ్య గర్భాలయ తరగతంబును సజీవ సమాధి నిష్ట వహించి ఉన్న భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాన రచయితులను శ్రీమద్విరాట్ పోతు లూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి కందిమల్లయపుర శ్రీ వీరబ్రహ్మేంద్ర క్షేత్రమున భక్తజన ద్రవ్య సహాయ సహకారములతో ప్రతి సంవత్సరం ఆరాధన గురు పూజ మహోత్సవములు నిరంతర అన్నదాన నిత్య నైమితి కాది కార్యక్రమంలో జరుగుచున్నవి. వచ్చేనెల మే 4 ఆదివారం నుండి 9 తేదీ శుక్రవారం వరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఘనంగా జరుగుతాయని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. 4న ఆదివారం ఐదు గంటలకు సుప్రభాతం నామ సంకీర్తనం 8 గంటలకు అభిషేకం సహస్ర నామార్చన రాత్రికి శేష వాహనోత్సవం హరికథ కాలక్షేపం 5న సోమవారం వీరబ్రహ్మ సుప్రభాతం నామ సంకీర్తన అభిషేకం సహస్ర నామార్చన ఉత్సవం హరికథా కాలక్షేపం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గజ వాహనోత్సవం పై ఊరేగింపు, 6న పలు సాంస్కృతి కార్యక్రమాలు అభిషేకాలు నామ నామ సంకీర్తనలు రాత్రి 10 గంటలకు నరనంది పై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మాంబ అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కలుగును. భక్తులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. 7న మధ్యాహ్నం దీక్ష బంధనాలం కారోత్సవం సాయంత్రం ఉపన్యాసం, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినం భక్తులు లక్షలాది మంది తరలివస్తారు. అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దీక్ష మాల ధరించిన బ్రహ్మం స్వాములను మఠం ప్రాంగణంలో మఠాధిపతుల వారి గృహమునందు శ్రీ వీర బ్రహ్మేం ద్రస్వామి వారి వంశస్థులు ఆధ్వర్యంలో దీక్ష విరముడి కార్యక్రమం జరుగును. 8న అశేష జనవాహిని మధ్య శ్రీ వీరబ్రహ్మేం ద్ర స్వామి మఠం మాడ వీధుల్లో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు బ్రహ్మ రథోత్సవం పై ఊరేగింపు జరుగును. 9న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మహా ప్రసాదం వినియోగంతో ఆరాధన గురుపూజ మహోత్సవాలు ముగు స్తాయి. కావున ఈ గురుపూజ మహోత్సవ కార్యక్రమంలో భక్తులెల్లర్ విచ్చేసి ఉత్సవములలో పాల్గొని శ్రీ స్వాములవారి తీర్థ ప్రసాదములు స్వీక రించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నా మన్నా రు. వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శనంకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకొని చలువ పందిర్లు, అన్నదాన కార్యక్రమం మజ్జిగ, నీళ్లు ఏర్పాటు చేస్తామన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి

## కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెండింగ్ లేకుండా నిర్దేశిత లక్ష్యం మేరకు. పూర్తి చేయాలని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సచివాలయం నుండి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే లతో పాటు నియోజ కవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి కలెక్టర్, ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్ హాజ రయ్యారు. సీఎస్ వీసీ ముగిసిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమాలను పటిష్టంగా నిర్వ హించాలన్నారు. ఈ మాసంలో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సూచిం చిన మేరకు.. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి.ప్రోగు చేసేందుకు నగరంలోని ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయా లన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబందించి సంబందిత శాఖల నిపుణులతో ఒక వర్క్ షాపు కూడా నిర్వహించాలని కేఎంసి కమీషనర్ కు సూచించారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుం దని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**జిల్లా అవసరానికి తగినంత ఇసుక నిలువలు..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాకా లంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవా లన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలన్నారు. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్ఎమ్ఈ డేటాలో ఎక్కడా తేడాలు లేకుండా చూడాలన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎంఎస్ఎంఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

ఈ సమావేశంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాలలో లోపాలు ఎవరివి?

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా



వేంపల్లి,మేజర్ న్యూస్: జిల్లాలో వారానికి ఒకసారి అక్రమ బియ్యం పట్టుబడుతున్న అంశం తెలిసిందే అయితే ఈ అంశంపై ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో కన్వీనర్ దాదా పీర్ స్పందిస్తూ ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎలా అక్రమానికి గురవుతుందో జిల్లా స్థాయి, మండల స్థాయి రెవెన్యూ అధికారులే సమాధానం చెప్పాలి. ఎందుకంటే ఏ గ్రామంలో ఏ మండలంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, వారికి కావాల్సిన బియ్యం ఎంత మంది లబ్ధిదారులకు అందుతుంది, ఎంతమందికి అందడంలేదు అనే అంశాన్ని డేటా బేస్ పైన తనిఖీ నిర్వహించి డీలర్ల దగ్గర నుంచి మిగి లిన రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ గోడానికి తరలించాల్సిన బాధ్యత గ్రామ మండల స్థాయి అధికారులదే కాబట్టి అధికారులు నైతికబాధ్యత గుర్తిం చుకోవాలి. రేషన్కార్డులో ఉన్న సభ్యులందరూ కార్డు లో ఉన్నారా లేదా అని బయోమెట్రిక్ అంశం ఈనెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు అధికారికంగా ప్రకటన చేశారు. ఈ అంశం పై నైనా రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు ఇటు రెవెన్యూ అధికారులు కావచ్చు అటు రేషన్ డీలర్లు కావచ్చు లబ్ధిదారులకు సమాచారం చేరవేసి కుటుంబ సభ్యులు బయోమెట్రిక్ చేపించుకున్నారా, పిల్లలు బయోమెట్రిక్ చేయించు కున్నారా లేకపోతే మేము చేస్తాము అన్న సమాచారం ఇవ్వడంలో కూడా ఎంతటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అంటే ఎంతటి బాధాకర మైన అంశము. అధికారులు తమ బాధ్యత పట్ల ఆత్మ పరిశీలన చేసు కోవాలి, మండల స్థాయి రెవెన్యూ అధికారులు, జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులు కలెక్టర్ వీటి మీద చర్యలు తీసుకోకపోవ డమే ఇందుకు ప్రధాన కారణం అని సాధారణమైన ప్రజలకు కూడా అర్థమవుతుంది. ఇకనైనా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు మేలుకోవాలి. వచ్చే ఒకటో తేదీ నుండి డీలర్ షాపుల్లో తూకాల అవుకతవకలు జరగ కుండా ప్రజలకు బియ్యాన్ని సంచిలో తూకం వేయించి బియ్యం దోపిడీ కాకుండా ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సిమెంట్ పరిశ్రమల తనిఖీ


## ఏపీ ఎన్విరాన్మెంట్ బోర్డు చైర్మన్ పరిశీలన



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ కడప జిల్లాలో సిమెంట్ పరిశ్ర మలు, సీఈటీపీ ప్రాంగణాన్ని ఆంధ్ర ప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పొల్లం రెడ్డి దినేశ్ రెడ్డి సందర్శించారు. గురువారం వైఎస్ఆర్ కడప జిల్లాలో ప్రమాదకర వ్యర్థాల సహ-ప్రాసెసింగ్, నిర్వహణ పద్ధతులను చైర్మన్ పరిశీలించారు. ఆయనతో పాటు ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ పాల్గొన్నారు. ఈ సందర్శనలో ఈనెల 16న బుధవారం మైలవరం మండలంలోని చిన్నకోమెర్ల గ్రామంలో ఉన్న ఎం/ఎస్ దాల్మియా సిమెంట్ (బి) లిమిటెడ్, ఎర్రగుంట్లలోని ఎం/ఎస్ జువారి సిమెంట్ లిమిటెడ్ సదు పాయాలను తనిఖీ చేశారు. 2025 ఈనెల17న గురువారం చైర్మన్ చిలమ కూరులోని ఎం/ఎస్ ఇండియా సిమెం ట్స్ లిమిటెడ్ను సందర్శించారు. తనిఖీల సమయంలో మూడు సిమెంట్ తయారీ యూనిట్లలో చేపడుతున్న సహ-ప్రాసెసింగ్ కార్యకలాపాలను ఆయన సమీక్షించడమే కాకుండా, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ కోసం రూపొందించిన ఏపీఈఎంసీ ఎల్ ఆన్లైన్ పోర్టల్ అమలు ప్రభావాన్ని పరిశీలించారు. ప్రత్యామ్నాయ ఇంధనాలు, ముడి పదార్థాల కేంద్రా న్ని కూడా సందర్శించి, సిమెంట్ కిలన్స్లో అనుసంధానించ బడిన ద్రవ ప్రమాదకర వ్యర్థాల సహ-ప్రాసెసింగ్ వ్యవస్థ ను సమీక్షించారు. అనంతరం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, ఏపీపీసీబీ పర్యావ రణ ఇంజనీర్తో కలిసి ఏపీఐఐసీ ద్వారా కేటాయించిన సాధారణ ఎఫ్లువెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. కోప్పర్తిలోని మెగా ఇండస్ట్రియల్ పార్క్ వద్ద పరిశ్రమల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సమావేశం నిర్వహించబడింది. ఇందులో పరిశ్రమల అవసరాలు సమస్యలపై చర్చించడమేకాకుండా, వాటికి పరిష్కారాలను పొందికగా సమీక్షించారు.

# రాబోవు కాలం కాంగ్రెస్ పార్టీదే!

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్ న్యూస్: అటు వైకాపా, ఇటు టిడిపి కూటమి పార్టీల అసమర్థ, అవినీతి,అరాచక,దుష్ట పాలన ను రాష్ట్ర ప్రజలు చూచారని, రాబోవు కాలం కాంగ్రెస్ పార్టీదే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు బాబూ రావు, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఫలనీ రెడ్డి,రాజ్ కుమార్ గురువారం వేంపల్లి లో తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి వారితో మాట్లాడుతూ వైకాపా, టిడిపి లు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని,జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు. వైకాపా రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్రప్రదేశ్గా తయారు చేసిందన్నారు. టిడిపి కూటమి పాలన అంతకంటే అధ్వాన్నంగా తయారైంది అన్నారు. మండలానికి నాల్గు మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది అన్నారు.పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయి. అప్పులు ముందుకంటే ఎక్కువ చేస్తోంది. బాదుడు కార్యక్రమం మరింత జోరు అందుకుంది. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,480 కోట్ల అదనపు భారం మోపింది. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి.నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదు.తల్లికి వందనం పథకం తల్లికి,పిల్లలకు మోసం పథకంగా తయారయింది. అన్న దాత సుఖీ భవ పథకం అన్న దాత దుఃఖీ భవ పథకం గా తయారయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. ఆడ బిడ్డ నిధి అడ్రసే లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ లకు 50 ఏళ్లకే పెన్షన్ హామీ మరచిపోయారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని తులసి రెడ్డి అన్నారు. ఏ మాత్రం నిరుత్సాహ పడకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని తులసి రెడ్డి వారికి హిత బోధ చేశారు. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని బాబూ రావు,ఫలని రెడ్డి,రాజ్ కుమార్ తులసి రెడ్డికి హామీ ఇచ్చారు.

# అత్తెసరు కూలీలతో అర కొర పనులు

## ఉపాధి హామీ పనులను "మమ" అనిపిస్తున్న అధికారులు



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ ఉపాధి హామీ పథకం భారత రాజ్యాంగం ద్వారా ఆగస్టు 25వ తేదీ 2005 సంవత్సరములో అమలులోకి వచ్చిన చట్టం ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యం లేని వయో జనులందరికీ, ప్రతి గ్రామీణ కుటుంబంలో పనిని కోరిన వారికి ఆ గ్రామ పరిధిలో 100 పని దినములు కనీస వేతనం వచ్చే విధంగా చట్టపరమైన హామీ ఇవ్వబడింది.. భారతదేశ ప్రభుత్వం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పర్యవేక్షిస్తోంది. ఈ పథకం దేశంలోని పేద, ధనిక వ్యత్యాసాన్ని సాధ్యమైనంతలో తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది.. ఈ పథకం ప్రత్యేకంగా స్త్రీలకు మూడవ వంతు పనులను కేటాయిస్తోంది. ఈ పథకంలో,, చిన్న చిన్న నీటి పారుదల పనులు , చెరువుల పునరుద్ధరణ, కరువు నివారణ, అడవుల పెంపకం, చెట్లు నాటడం, వరదల నియంత్రణ రక్షణ పనులు, భవనాల నిర్మాణం మొదలైన ముఖ్య పనులు ఈ పథకం ఉద్దేశం. ఇక పెండ్లిమర్రి మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం అటకెక్కుతోంది... . కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో పూర్తిగా అధికారులు విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి.. కూలీలకు తాగునీరు, మజ్జిగ,, ఓ.ఆర్ఎస్.ద్రవాలు తప్పక ఇవ్వాలన్న నియమాన్ని మరిచినట్లున్నారు.. కొన్ని నెలలుగా వేతనం రాలేదని కూలీ లు కూడా పనులపై ఆసక్తి కనపరచటం లేదని తెలుస్తోంది... పద్ధతి ప్రకారం అయితే పనులు జనవరి నుంచి జూన్ వరకు ఉంటాయి ఆరు నెలల కాలంలో వ్యవసాయం ఇతర కూలీ పనులు ఉండవు. ఈ సమయంలో అధికారులు ఉపాధి పనులపై అవగాహన కల్పించి కూలీల సంఖ్యను పెంచాల్సి ఉంటుంది.. వేసవిలో కూలీలకు అదనపు పని దినాలు వేతనాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్నాయి.. ఉపాధి అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ కార్మికులకు అవసరమైన పనులు గుర్తించి, వారికి పని కల్పించాల్సి ఉంది. ఈ క్రమంలో అవసరమైన పనులు చేపడితే కూలీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని కూలీల అభిప్రాయం.

**రాని బకాయిలు... ఆసక్తి చూపని కూలీలు**

చేసిన పనులకు కూలి రాకపోవడంతో వారిలో పనికి రావటానికే అనాసక్తి కనిపిస్తోంది.. బయటి పనులకు వెళితే సాయంత్రానికి కూలి వస్తుండడంతో ఆ పనులకు వెళ్లేందుకే మొగ్గు చూపటం విశేషం.ఈ విషయంపై ఉన్నతాధికారులు కాస్త సమయం తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## భక్తులకుఅన్నదాన కార్యక్రమం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

## కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి

కడప రూరల్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని ద్వారకా నగర్‌లో ఆమె నివాసంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, సమస్యల పరిష్కారానికి విచ్చేసిన నియోజకవర్గ ప్రజల నుండి వినతులను ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి స్వీకరించారు. పలువు సమస్యలను వారికి వివరించి, పరిష్కరించాలని కోరారు.

# వేములలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పర్యటన



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల లో గురువారం ఉదయం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా వేముల గ్రామంలోని బీసీ నాయకులు వల్లేపు నాగేష్ చిన్న కుమారుడు హరి వివాహం శుక్రవారం ఉదయం సందర్భంగా గురువారం వారి ఇంటికి వచ్చిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పెళ్లి కుమారుడు హరికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఆదివారం ఉదయం వేముల కి చెందిన మైనారిటీ నాయకులు మాజీ వోక్స్ బోర్డ్ సభ్యులు గౌస్ ఫీరా కుమార్తె షాది సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వారి ఇంటికి చేరుకుని ముందస్తుగా కుటుంబ సభ్యులకు పెళ్లి కుమార్తె కి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పలువురు నాయకులను ఎంపీ పరామర్శించారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ అన్ని విధాల అండగా ఉంటానని ఎంపీ భరోసా ఇచ్చారు.అలాగే కాసేపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముచ్చటించారు. కార్యక్రమంలో వేముల వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి, ఎంపీపీ కుమారుడు చల్లా సుదర్శన్ బాబు, యువ నాయకులు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పేర్ల రామ సుబ్బారెడ్డి, రాములయ్య,సర్పంచ్ గంగు లయ్య, కో ఆప్షన్ మండి మా పీరా, యువ నాయకులు చల్లా సునీల్‌కుమార్, సాయి, ఇమ్రాన్, నాని, మురళీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రెడ్డిపల్లిలో యువత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని రెడ్డి పల్లె గ్రామ బస్సు సెల్టర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది గురువారం రెడ్డిపల్లె గ్రామ యువత ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన రహదారిలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన బస్ సెంటర్ నందు వేసవి తాపము నుండి ప్రజలను ప్రయాణికుల ను అదుకునేందుకోసం వేసవి కాలంలోత్రాగు నీరు అందుబాటు ఉండేవిధంగా రాతి బాణాలు ఆదుకునేందుకు. ఐదు రాతి బానలలో,నీటిని పిల్టర్ వాటర్ నింపి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి ఒక్కరికీ నిటిని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొని ప్రజలకు సేవలం దించుటకు ప్రయాణికులకు యువకులమైన మేము ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటామని వారు ఆశాభావం వ్యక్తంచేశారు బాటసారులు గ్రామ ప్రజలు ఏ సమయం లో నైనా త్రాగునీరు అందుబాటులో ఉందని నిర్వహకులు పేర్కొన్నారు. చలి వేంద్రం ఏర్పాటు చేసిన యువతకు గ్రామ పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అరటి రైతుల కష్టాలు - పట్టించుకోని కూటమి ప్రభుత్వం

## నష్టపోయిన రైతులు వెంటనే ఆదుకోవాలి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్

లింగాల మేజర్ : లింగాల మండలంలో అకాల వర్షాలకు ఈదురు గాలులకు,నష్టపోయిన అరటిపంటను గురువారం లింగాల గ్రామంలో కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పర్యటించారు. 1,2,తారీకులలో ఈదురుగాలులు అరటి రైతులకు తీవ్ర నష్టం, కలిగించింది. దాదాపు ఆ ఈదురు గాలులకు 1120 ఎకరాల్లో, నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారు. తాజాగా సోమవారం మరో 730 ఎకరాల్లో అరటి పంట ధ్వంసమైంది. మొత్తం 1850 ఎకరాల్లో నష్టం వాటిలో ఉండవచ్చని అధికారులు నిర్ధారణ చేశారు. ఎకరాకు రైతుకు పెట్టుబడి ఖర్చు 1,50,000 ఖర్చవుతుంది. అని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.14,000 ఇన్పుట్ సబ్సిడీ సరిపోదు. ఆ రైతు నష్టపోయిన అరటిపంటను తొలగించే ఖర్చు దాదాపు 20,000 వేల నుండి 25,000 ఖర్చవుతుందని ఆయన విమర్శించారు. ఈ నెలలో అకాల వర్షాలకు ఓన్లీ లింగాల మండలానికి సంబంధించి 1850 ఎకరాలలో నష్టపోయిన రైతులకు దాదాపు 100 కోట్లు పంట నష్టాన్ని పరిశీలించి, ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ఎంపీ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నష్టపరిహారం త్వరలో రైతుల ఖాతాలలో వేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2024 ఖరీఫ్ సీజన్ పంట బీమా కూడా రైతులకు అందడం లేదని, వాతావరణ ఆధారిత బీమా అంచనాలు విఫలమవుతున్నాయని ఆయన తెలిపారు. "లింగాలలో వెదర్ స్టేషన్లు పనిచేయడం లేదు. పంట నష్టాన్ని ఆధారంగా తీసుకుని సబ్సిడీ, బీమా అందించాలి,అని ఎంపీ,అవినాష్ రెడ్డి ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగ అధ్యక్షులు సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, మండల నాయకులు, మల్లికార్జున్ రెడ్డి, మల్లి కేశవరెడ్డి, అలవలపాటి మనోహర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంగల్రెడ్డి, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆడపిల్లను రక్షిద్దాం-ఆడపిల్లను చదివిద్దాం

యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం పై అవగాహన సమావేశం జిల్లా పరిషత్ హైస్కూల్ చిలమకూరు నందు హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి నిర్వహించారు. ఈ సదస్సులో నాగమణి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆడ, మగ ఇద్దరు సమానం అని, లింగ వివక్షత ఉండకూడదని,గర్భవతిగా ఉండగా స్కానింగ్ సెంటర్ లో ఆడ బిడ్డ అని సెలెక్షన్ చేసుకొని అబోర్షన్ చేయించుకొనుట చట్టా రీత్య నేరమని, లింగ నిర్ధారణ చట్టం -1994 ప్రకారం అబార్షన్ ప్రోచహించినవారికీ, చేయించిన వారికి, చేయించుకున్నవారికి 3 సంవత్సరాలు జైల్లు శిక్ష ,10 వేలు జరిమనా ,రెండవసారి పట్టుబడితే 5 సంవత్సరాలు జైలు శిక్ష,50వెలు జరి మానా విధిస్తారని తెలిపారు.అందరు ఆడపిల్ల దేశానికి గర్వకారణం అనుకొని, ఆడపిల్లను పుట్టనిద్దాం,బ్రతక కనిద్దాం,ఎదగానిద్దాం,చదివిద్దాం అనే నినాదం తో ముందుకు పోవాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సావిత్రి పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు, పుల్లమ్మ ,ఆరోగ్యాకార్యకర్త, ఆషా కార్యకర్త పాల్గొన్నారు





## సమస్యలను ప్లే కార్డ్స్ ద్వారా ఆర్టీసీ డిపో గేటు వద్ద నిరసన

పులివెందుల మేజర్ న్యూస్ ఏపిపిటిడి ఏపీఎస్ఆర్టీసీ ఎన్ ంయూ ఏ సెంట్రల్ కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ, మూడవ దశ ఆందోళన కార్యక్రమములో భాగంగా సమస్యలను ప్లే కార్డ్స్ ద్వారా డిపో గేటు వద్ద ప్రదర్శించి నిరసన కార్యక్రమం గురువారం పులివెందుల డిపో వద్ద రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిఎస్ఎన్. రావు, జోనల్ కమిటీ మెంబర్ ఆర్ ఆర్ ఎల్.రెడ్డి, డిపో చైర్మన్ జెవి. రమణ, డిపో అధ్యక్షులు సిపి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎం. రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది ఉద్యోగులు పాల్గొని నిర సన తెలియజేస్తూ సమస్యలు పరిష్కరించకపోతే సెంట్రల్ కమిటీ ఆదేశాను సారం భవిష్యత్ కార్యక్రమం సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియ జేయడం జరుగుతోందని ఏపిపిటిడిఎన్ఎంయూ ఏ పులివెందుల ఆర్టీసీ ఎంప్లాయిస్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఎన్ఎంయుఏ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు 3వ దఫ ప్లకార్డులు చేత పట్టుకొని జమ్మలమడుగు డిపో కార్యదర్శి శివుడు ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రీజనల్ చైర్మన్ శేషన్న మాట్లాడుతూ 1/ 2019 సర్కులర్ అన్ని డిపోలలో వెంటనే ఇంప్లిమెంట్ చేయాలని, అక్రమ సస్పెన్షన్ అక్రమ రిమూవల్స్ ఆపాలని, గత 4 సంవత్సరాలుగా ఆగి పోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగస్తుల అపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనాలని, ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలని,114 జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్స్ 150 నుండి 400 వరకు చెల్లింపులు చేయాలని ఇంకా మేనేజింగ్ డైరెక్టర్ వద్ద ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ ప్లకార్డు ప్రదర్శనలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంజిసిఒ రెడ్డి, రీజనల్ కమిటీ మెంబర్ శ్రీనివాసులు, సిసిఎస్ డెలికేట్ కాంతయ్య, అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలనుస్వాధీనం చేసుకోవాలి... సిపిఐ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: మండలంలోని ఎస్ ఉప్పలపాడు, గూడెంచెరువు గ్రామాలలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను అధికారుల స్వాధీనం చేసుకోవాలని సిపిఐ నాయకులు ప్రసాదు, రాంప్రసాద్,నాగేంద్రలు తెలిపారు.గురువారం తాసిల్దార్ శ్రీనివాసులు రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం పదేపటిగా మారిందని ఇందుకు ఉదాహరణ గూడెంచెరువు గ్రామమని వారన్నారు విచ్చలవిడిగా ఎవరు పడితే వారు పదుల సంఖ్యలో బేస్మెంట్ వేసి కబ్జా చేశారని రెవెన్యూ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. సాలె వారి ఉప్పలపాడు గ్రామంలో ప్రభుత్వ స్థలాలు అక్కడక్కడ ఆక్రమణకు గురయ్యాయని చర్మకారుల సొసైటీ స్థలం దేవుళ్లకు సంబంధించిన స్థలాలు పాతకాలపు బందలదొడ్డి ఇలా అనేకం కబ్జాకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని మున్సిపల్ స్థలాలు కబ్జాకు గురైనట్లు వారు తాసిల్దార్‌కు వివరించారు.




## ఎస్సారైటీ లో గెస్ట్ లెక్చర్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డేటా స్ట్రక్చర్స్ అనే అంశె పైన ఎన్ఐటి వరంగల్ సిఎస్ఈ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఆర్.బి.వి. సుబ్రహ్మణ్యం చే మొదటి సంవత్సరం సి.ఎస్.ఈ ఏఐ ఎంఎల్ విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. గెస్ట్ లెక్చర్‌లో భాగంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులకు డేటా స్ట్రక్చర్ రియల్ టైమ్ అప్లికేషన్స్ వినియోగించి అరిఫిషల్ ఇంటలిజెన్స్ సిస్టమ్ డెవలపింగ్, సాఫ్ట్వేర్ ఇండస్ట్రీస్‌లో డేటా స్ట్రక్చర్స్ అల్గారిథమ్స్ ప్రాముఖ్యతను అలాగే క్లిష్టమైన సమస్యలను డేటా స్ట్రక్చర్స్ అల్గారిథమ్స్ ఉపయోగించి సమస్యలకు పరిష్కారం తెలుసుకోవడం మొదలగు అంశలను సవివరంగా తెలియజేసారు. కార్యక్రమములో సిఎస్ఈ హెచ్ఓడి డాక్టర్ వై.సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ సునీల్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై ఆర్డినెన్సు

### అణగారిన వర్గాల ఆకాంక్షలకు శాసనరూపం
### ఎమ్మార్పీఎస్ పోరాటానికి చట్టబద్ధ గౌరవం
### ఓబులాపురం శోభన్ కుమార్
### మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సభ్యులు



కలసపాడు మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సును మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కమిటీ పక్షాన హర్షంతో స్వాగతిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు తేవడం ద్వారా సామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం నిబద్ధతతో చారిత్రాత్మకంగా ముందడుగు వేసిందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా సామాజి కంగా ఆర్థికంగా వెనుకబడిన మాదిగ ఉపకులాలు నిజమైన న్యాయం పొందాలంటే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తప్పనిసరి. ఎందుకంటే రిజర్వేషన్ల ఫలాలు అందరికీ సమానంగా అందడం లేదు. షెడ్యూల్డ్ చేయబడిన కులా ల్లో ఎవరి కైతే దశాబ్దాలుగా అవమానం అసమానత్వం ఎదు రైందో వాళ్ళకు న్యాయం జరగడం కోసం మూడు దశాబ్దాల పైబడి పద్మశ్రీ మందకృష్ణ మాది గ నాయకత్వంలో పోరాటం చేసిన ఉద్యమకారులందరికీ నమస్సులు తెలియ జేస్తున్నామన్నారు. ఈ ఆర్డినెన్సు ద్వారా వాస్తవంగా వెనుకబడ్డ మాదిగ ఉపకులాలకు న్యాయం జరగనుందన్నారు. ఈ ఆర్డినెన్సు తక్షణమే అమల్లోకి రావాలని, ఇందులో వాయిదాలు లేదా వివాదాలకు ఆస్కారం ఉండకూడదన్నారు. దీని అమలుకోసం ప్రత్యేక టాస్కోర్స్ లేదా ప్రత్యేక అధికారి నియామకం జరగాల న్నారు. పాఠశాలస్థాయి మొదలుకొని విద్యా ఉద్యోగ సంక్షేమ రంగాల్లో వర్గీకరణ ప్రాతిపదికన తేలికగా అమలు చేసేందుకు మార్గదర్శ కాలు రూపొం దిచాలన్నారు. వర్గీకరణపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలు ప్రారంభించాలని కోరారు.



## అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అగ్ని ప్రమాదాల విషయంలో అవగాహన కలిగి రక్షించుకోవాలని అగ్నిమాపక అధికారి రఘు నాథ్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా గురువారం నాలుగవ రోజు పట్ట ణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవిం చిన సమయంలో మంటలతో పాటు పొగ వెలువడుతుందని, ఎవరూ కూడా ఆ పొగ కణాలు పీల్చకుండా టవల్ లేదా రుమాలు అడ్డు పెట్టుకోవాలని సూచించారు. వేసవి సెలవుల్లో చిన్నారులు ఈతకు వెళ్లే సమయంలో ఒంటరిగా వెళ్లరాదని, పెద్దవారితో కలిసి కానీ లేదా తాడు లేదా కర్రను గాని తీసికొని వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ..? : సీఐటీయూ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఎలక్షన్ లో అధికారంలోకి రావడానికి అనేకమైన హామీలను కార్మికులకు నిరుద్యోగులకు మహిళలకు హామీల వర్షాలు కురిపించాయన్నారు కానీ ఇంతవరకు ఆచరణలో లేవని సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్ తెలిపారు. ఈసం దర్భంగా వారు ఎన్జీవో కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అధికారం చెప్పడానికి కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 మహిళలకు 18 సంవత్సరాల నుంచి 50సంవత్సరాల వారికి నెలకు1500 ఇస్తాం అని అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టిందని తెలిపారు. ఇచ్చిన హామీలలో ఒకటి కూడా సరిగా నెరవేర్చలేదన్నారు. మరి ముఖ్యంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పన కల్పిస్తామని నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని ప్రతి మహిళా గృహినికి 1500రూపాయలు అందిస్తామని కార్మికులను ఆదుకుంటా మని ఇలా అనేక రకాలుగా హామీలు ఇచ్చి కార్మిక యంత్రాంగా ప్రజానీకానికి ఆశలు చూపెట్టి అధికారం చేపట్టిందని తెలిపారు.ఇంతవరకు విద్యార్థులకు మే నెలలో కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ తల్లివందనం విడుదల చేస్తామని చెప్పుకుంటున్నారే తప్ప ఎంతమందికి చేస్తున్నారు అనే సంఖ్యను ప్రకటించలేకపోవడం దారుణం అన్నారు.ఇప్పటికే ఈ విద్యా సంవత్సరం పూర్తి కావచ్చింది అని తెలిపారు.అలాగే కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ సిబ్బందినీ పర్మినెంట్ చేస్తామని చెప్పి ఇప్పుడు జీవో2 ను ప్రవేశపెట్టడం దారుణమ్మని వెంటనే జీవో నెంబర్2ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు,మహిళలు, కార్మికులు దాదాపు సంవత్సరం పాటు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తూ ఆశలు ఆవిరయ్యేలా ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగులకు సొంత వ్యాపార నిమిత్తమై కార్పొరేషన్లను విడుదల చేసి రాజకీయ ధోరణి లేకుండా అర్హులైన నిరుద్యోగులందరికీ అందించాలన్నారు.కావున వాటిపైన కూటమి ప్రభుత్వం శ్రద్ధ పెట్టి నిరు ద్యోగులకు,ఉపాధి కల్పన చూపి నిరుద్యోగ భృతి అందించి గృహిణి మహిళా లకు ఆదాయ వనరులు సృష్టించుకుని ఆర్థికంగా స్థిరపడే విధంగా చేయూతనివ్వాలని తెలిపారు.

## హజ్ కమిటీ మెంబర్గా షేక్ మహబూబ్ బాషా నియామకం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ బాషా స్టేట్ నామిటేడ్ హజ్ కమిటీ మెంబర్గా నియామకం అయినట్లు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపి హజ్ కమిటీ యాక్టు ప్రకారం 13మంది హజ్ కమిటీ సభ్యులను నామినేట్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు మూడు సంవత్సరాలు ఈ పదవుల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, 28 సంవత్సరాలు టీడీపీ ప్రయా ణంలో ఒక సామాన్య కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, 2014 నుండి 2019 వరకు 2 సార్లు కంటిన్యూ గా పట్టణ అధ్యక్షుడిగా 2022లో రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి గా ఇప్పుడు 2025 స్టేట్ నామినేటెడ్ హజ్ కమిటీ మెంబెర్‌గా నా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్‌కి పులి వెందుల పట్టణ ఇంచార్జ్ బీటెక్ రవికి తన తోటి మిత్రులకు రుణపడి ఉంటా నని, పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవలు అందిస్తూ తన వంతు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

### ఫైర్ ఆఫీసర్ సునీల్ కుమార్

పులివెందుల మేజర్ న్యూస్ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం పులివెందుల పట్టణంలోని చైతన్య డిగ్రీ కాలేజీలో అగ్ని ప్రమాదాల పట్ల విద్యా ర్థులకు డెమో ద్వారా అవగాహన ఫైర్ ఆఫీసర్ సునీల్ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు సూచనలు తెలి య జేస్తూ, విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పి సునీల్‌కుమార్ ఫైర్‌ఆఫీసర్, కళా శాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి విద్యార్థులు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ కడప జిల్లాలోని బద్వేల్ పట్టణంలో గల తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తిప్పనపల్లె కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాకీ ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరసన వ్యక్తం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మేము ఈరోజు తొట్టిగరిపల్లె పిహెచ్సిలో మా నిరసనను వ్యక్తం చేస్తున్నాం. మా ప్రధాన డిమాండ్లు మేమంతా గిరిజన, గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలలో కమ్యూనిటీ ఆఫీసర్లుగా 2019 సంవత్సరం నుండి పనిచేస్తున్నా మని, సెంట్రల్ గవర్నమెంట్ గైడ్లైన్స్ ప్రకారం ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పింది. దానిపైన మాకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన భద్రత కల్పించాలని అడుగుతున్నాం. గత సంవత్సరంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న 187 కాడెర్ల ఉద్యోగులందరికీ జీతం పెంచి కేవలం మా కేడర్ సిహెచ్ఓస్ కి మాత్రం 23% జీతం పెరుగుదల ఇవ్వలేదు. దీనిపైన స్పష్టతను రాష్ట్ర ప్రభుత్వం మాకు ఇవ్వాలి అని ఆమె తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శీలం సుస్మిత మాట్లాడుతూ మాకు జీతంతో పాటు పిఎఫ్ అమౌంట్ కట్ అయ్యేది. గత సంవత్సర కాలంగా మాకు పిఎఫ్ అమౌంట్ కట్ అవ్వడం లేదు మాకు పిఎఫ్ అమౌంట్ విషయం లో న్యాయం చేయాలి. మాకు జీతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ప్రోత్సాహకం



రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది ఈ ప్రోత్సాహకాలు సంవత్సరం కాలంగా ఆగి పోయాయి. ప్రోత్సాహకాలు అప్పుడప్పుడు ఇవ్వడంతో పాటు వాటిలో కొత కొస్తున్నారు అలా ఎందుకు అని అడిగితే వాటి కారణాలు చెప్పడం లేదు. మాకు ఒక నిర్ణీత జీతాన్ని నిర్ణయించి ప్రతి నెల జీతం చెల్లించాలని అడుగు తున్నాం. అదేవిధంగా గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న మా కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్లకు ఒక నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని కోరుతున్నాం. కార్యక్రమంలో నాగదాసరి శిరీష చింతు రాధా, సామతోటి జోష్న, కొరముట్ల వీణ, బసవరాజ్ హర్షిత, ఎస్ఎం శుభలేఖ, ముంత గంగాభవాని అనే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుకు మద్దతు పలికిన కూటమికి నూకలు చెల్లినట్లే

### వైసీపీ నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ముస్లిం సమాజానికి చేటు చేసేలా కేంద్రం లోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికిన టీడీపీ, జనసేన పార్టీలకు రాష్ట్రంలో నూకలు చెల్లినట్లే నని వైసీపీ వైసీపీ నూర్ భాషా సంఘ అధ్యక్షులు ఓ రసూల్ హెచ్చరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సమాజంలో వస్తున్న వ్యతిరేకతే దీనికి నిదర్శనమన్నారు. ముస్లింలకు అన్యా యం చేసిన టీడీపీ, జనసేన పార్టీలకు ఇపుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ రోజు ముస్లింలకు అన్యాయం చేసిన వారు రేపు తమకు అన్యాయం చేసే ప్రమాదంఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు భావిస్తున్నాయని, ఈ అభిప్రాయం ఇపుడిపుడే ఈ వర్గాల్లో మొదలవు తోం దన్నారు. ఇక ఏపీలో కూటమి సర్కార్‌కు నూకలు చెల్లినట్లేనని చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోవు ప్రతి ఎన్నికల్లో కూటమి సర్కార్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమని, అది మరో పాతికేళ్ల వరకు సుస్థిరంగా కొన సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ముస్లింలకు వైసీపీ వ్యతిరేకమన్న దుష్ప్రచారం కొంతమంది చేసే ప్రయత్నం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వక్ఫ్‌బిల్లు చట్ట సవరణకు వ్యతిరే కం గా కోర్టుకెళ్లిన వైసీపీ నాయకత్వం ముస్లిం సమాజంపట్ల తమకున్న చిత్తశు ద్ధి ఏమిటో నిరూపిం చుకొందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలతో పాటు మెజార్టీ జనం అంతా వైసీపీ వైపే ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మరోసారి వైసీపీకి అన్ని వర్గాలు పట్టంకడతాయని స్పష్టం చేశారు.

## 21న శాంతియుత భారీ ర్యాలీ



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల స్థానిక జామియతుల్ అన్సర్ ముస్లిం మరియు మైనార్టీ సేవ కమిటీ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం శాంతియుత భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఆ కమిటీ అధ్యక్షులు గౌస్ పీర్ (పండు) తెలిపారు. ఈ సంద ర్భంగా మైనార్టీ నాయకులు నూరుల్లాహ్, మత పెద్దలు కలిసి జరగబోవు ర్యాలీ విషయాలను చర్చిస్తూ,మర్కస్ మసీద్‌లో మత పెద్దలు మసీదు ధర్మకర్తలు జమాయి కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లులో కేవలం ముస్లిం సమాజానికి కించపరిచే విధంగా మా హక్కులను కాలరాసే విధంగా ఉంది. అందుకు బాక్స్ బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం ఉదయం 9 గంటల నుండి మక్కా మసీదు వైయస్సార్ సర్కిల్ నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకు భారీ ర్యాలీ చేసి తమ నిరసనను ఎమ్మార్వోకి తెలపాలని నిర్ణయించినారు. కార్యక్రమంలో మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మానవత దృక్పథంతో ప్రతి సమస్త వారు మేధా వులు కుల పెద్దలు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సిందిగా విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్భాష సంఘం ఓతుర్ రసూలు మదీనా మసీద్ ముత్తవలి సత్తార్ మహ మ్మదీయ మసీదు ముత్తవలి భాషా ఫిర్దోస్ మసీదు బాబాఫకృద్దిన్ ఎలక్ట్రిషన్ ప్రెసిడెంట్ సుబ హాన్, గఫూర్,చాంద్ బాషా,వలీ హాజిసాబ్ పాల్గొన్నారు.



## గర్భవతులు ఆకు కూరలు, పాలు, పండ్లు, రోజు తీసుకోవాలి

దువ్వూరు, మేజర్ న్యూస్ : గర్భవతులు రోజు ఆకుకూరలు పాలు పండ్లు బాగా ఆహారంలో తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌజన్య, వరలక్ష్మి లు పేర్కొన్నారు. గురువారం దువ్వూరు మండలంలోని చింతకుంట పంచాయతీ లో అరుంధతి నగర అంగన్వాడి సెంటర్లో పోషకాహార పక్షోత్సవాల కార్యక్రమంలో గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ జి సౌజన్య ఆధ్వర్యంలో పక్షోత్స వాల కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బుక్కాయిపల్లె అంగన్వాడి కేంద్రం 1 దువ్వూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మొదట వెయ్యి రోజుల సంరక్షణ గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల బిడ్డ వరకు నాణ్యమైన పోషకాహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, గర్భాధారణ సమయంలో తల్లికి రెండు సంవత్సరాలలోని బిడ్డకు బలమైన రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ఆరోగ్యకరమైన పెరుగుదలను ప్రోత్సహించడానికి సరియైన మెదడు అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుందని తెలిపారు. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు పాలు, గుడ్లు, మాంసం క్రమం తప్పకుండా తీసు కుంటూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత ఏడవ నెల నుండి అనుబంధ పోష కాహారాన్ని మొదలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో గర్భవతులు , బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీనరసమ్మ, లక్ష్మీ భవాని, నిర్మల, రవణమ్మ, ప్రభాతమ్మ, ఏఎన్ఎం ప్యారి, సచివాలయ మహిళా పోలీస్ చంద్రకళ, ఆయాలు, పిల్లల తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

# రత్నం “ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని కరస్పాడెంట్ తలారి రత్నం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పోరుమామిల్ల గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ టి. శ్రీవిద్య, మహిళా పోలీస్ సుభాషిణి, 13వ వార్డు కౌన్సిలర్ హస్సన్ విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ‘కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే ‘అంటే పిల్లల మొదటి అధికారిక విద్య అనుభవాన్ని ముగించే రోజు అని ఇది పిల్లల జీవితాలలో చాలా ప్రత్యేకమైన క్షణం, ఈ రోజును ఆనందంగా గర్వంగా వేడుకలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంటుదని అన్నారు విద్యార్థిని విద్యార్థులకు వారి విద్య ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచించే వేడుకని అన్నారు. ఈరోజున కిండర్ గార్డెన్ విద్యార్థి విద్యార్థినిలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్, మెడల్ లను అందచేస్తున్నందుకు చాలా సంతోషం గా ఉంటుదని అన్నారు. విద్యార్థులు వారి నైపుణ్యతలను ప్రదర్శించారు. ఈ వేడుకలలో విద్యార్థినీల తల్లిదండ్రులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థు లకు ఓ మైలురాయి దాటించినట్టుగా సంతోషంగా ఉంటుదని అన్నారు. పిల్లల అభివృద్ధిలో ముఖ్యమైన భాగం విద్య ప్రీస్కూల్ అభివృద్ధి దశకు తగినట్లుగా ఉండటమే కాకుండా, చాలా మంది పిల్లలు ప్రదర్శన ఇవ్వడం మరియు కుటుంబ సభ్యులు వాటిని చూచి ఆనందించారు. గ్రాడ్యుయేషన్ వేడుకలో చేర్చబడిన పాటలు, కదలికలు లేదా నృత్యాలను అభ్యసించడం ద్వారా పిల్లలు ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్‌కు సిద్ధం పడి ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. చాలా మంది వారి సృజనాత్మక సామర్థ్యాలను తెలియ జేశారు. ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేయడంలో వారు సాధించిన విజయానికి ఇది ఒక వేడుక. ఇది ఒక విద్యా మైలురాయి వేడుక, ఎందుకంటే ఒక పిల్లవాడు ప్రీస్కూల్ పూర్తి చేసిన తర్వాత, వారు కిండర్ గార్టెన్ దేకు హాజరు కావడం ద్వారా వారి విద్యా అభివృద్ధిలో తదుపరి దశను ప్రారంభిస్తారుఈ కార్య క్రమంలో డైరెక్టర్ తలారి శ్రీనాథ్, హెడ్‌మాస్టార్ సుబ్బయ్య, మ్యాథ్స్ టీచర్ ఆంజనేయ రాజు,ఫిజికల్ సైన్స్ టీచర్ మల్లికార్జున రావు తెలుగు పండిట్ హరి క్రిష్ణ, ఉపాధ్యాయనీలు సరోజమ్మ, కల్పన, యమ్మ, బ్యూలా, రజియా, జ్యోతి, జిలాని, ప్రసన్న, హసీనా, రాజకుమారి, పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

### తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం 57 మంది లబ్ధిదారులకు గాను 45 లక్షల 62 వేల 691 (45,62,691) రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను మారెడ్డి జోగిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ. ఆరోగ్య శ్రీ పథకంలో వర్తించని రోగాలకు తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న నిరుపేదలైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు . అనంతరం లబ్ది పొందిన కుటుంబాల తరపున .అలాగే పులివెందుల నియోజక వర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, బీటెక్ రవి కి మారెడ్డి జోగి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం కరువు ప్రకటన పట్ల రైతులలో ఆనందం..!

## పంట రుణాలు మాఫీ చేయాలి.. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి

## వెంటనే కరువు సహాయ చర్యలు చేపట్టాలి కరువు ప్రాంత రైతుల డిమాండ్





దువ్వూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో అత్యంత దుర్భిక్ష ప్రాంతంగా మైదుకూరు నియోజకవర్గం గుర్తించబడి, ఏకంగా ఐదు మండలాలను కరువు ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించడం పట్ల రైతుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. ఇందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కృషి ఉన్నట్లు టిడిపి నాయకులు వివరిస్తున్నారు. అదేవిధంగా బాధిత రైతులకు న్యాయం జరిగే వరకూ ఆయన తన సహాయ సహకారాలు అందించాలని రైతులు కోరుతున్నారు. అయితే కరువు ప్రాంతాలను ప్రకటనలకే పరిమితం చేయకుండా బాధిత రైతులందరినీ సకాలంలో అదుకోవడానికి అన్ని సహాయ సహకారాలు అందించి చేయూత నివ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మైదుకూరు నియోజకవర్గంలో దువ్వూరు, చాపాడు, మైదుకూరు, ఖాజీపేట, బి.మఠం మండలాలు ఉన్నాయి. అందులో దువ్వూరు, మైదుకూరు, చాపాడు, ఖాజీపేట మండలాలు కేసీ కెనాల్ పరిధిలో ఉన్నాయి. గత ఏడాది ఖరీఫ్ లో సక్రమంగా పంటలు సాగు రైతులు చాలా అవస్థలు పడ్డారు. తగిన విధంగా వర్షాలు లేక ప్రాజెక్టులోకి నీరు చేరక అందువల్ల కేసీ కెనాలకు నీటి సరఫరా లేక పోయింది. ఈ ఏడాది సకాలంలో కాలువలకు నీరు విడుదలైన పంట చివరిలో నవంబర్, డిసెంబర్ మాసాల్లో అధిక వర్గాల వల్ల పంట నేలకొరిగి చాలావరకు దెబ్బతిందని అధికారుల గణాంకాలను బట్టి తెలుస్తోంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దువ్వూరు మండలం కరువు ప్రాంతంగా ప్రకటించడం పట్ల ఈ ప్రాంత రైతుల్లో ఆనందానికి అవధులు లేవు. నియోజకవర్గంలో అధిక భాగంలో కేసీ కెనాల్ దాని కింద దాదాపు 10వేల ఎకరాల్లో పంట భూములు ఉన్నాయి. వాటి అన్నింటికీ కేసీ కెనాల్ నీరు సరఫరా అవుతుంది. ఈ ప్రాంతంలో వరి, పసుపు, వేరు శనగ, మినుము, జొన్న, అరటి, చెరకు, పత్తి తదితర పంటలు సాగవుతాయి. నియోజకవర్గంలోని దువ్వూరు, ఖాజీపేట, మైదుకూరు, బిమఠం మండలాల పరిధిలోకూడా కేపీ ఉల్లి, పసుపు, అరటి, మిరప, టమేటా, పెద్దబళ్లారి ఉల్లి, బొప్పాయి, నిమ్మ, మామిడి, చెరకు, పత్తి వంటి పంటలు సాగవుతాయి. అయితే మెట్ట ప్రాంతాల్లో ప్రతి ఏటా ఏదో ఒక సందర్భంలో ప్రకృతి వైపరీత్యాలకు లోనై రైతులు తీవ్రంగా పంట నష్టాలను సేవిస్తూ ఉంటారు. ఈ పరిస్థితులను గమనించి గత ఏడాది పంట పరిస్థితులను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఐదు మండలాలను కరువు ప్రాంతా లుగా గుర్తించడం జరిగింది. అయితే ప్రభుత్వం కరువు రైతులను అదుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, బ్యాంకుల్లో పంట రుణాలను మాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు. పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అందే ఎరువులు, విత్తనాలు తదితర ఇన్పూట్ సబ్సిడీ కూడా సకాలంలో అందించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని నియోజకవర్గప్రాంతపు రైతు సంఘాల నాయకులు,అన్ని మండాలాల బాధిత రైతులు కోరుతున్నారు.




# ముస్లింలకు అండ దండగ ఉంటాం

## టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

కడప రూరల్ మేజర్ న్యూస్: ముస్లింలకు అండదండగా ఉండి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో షాహి మహాల్లో గురువారం జరిగిన సవరణ బిల్లుపై నిర్వహించిన గ్రాండ్ సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముస్లిం మత పెద్దలు, గురువులు సవరణ బిల్లుపై గల అనుమానాలు మార్చాలనుకుంటున్న అంశాలను పొందుపరుచుకొని వస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబుకు నేరుగా ప్రతిపాదనలు అందించేలా సాంగ్ కృషి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఆఫీసు ద్వారా అనేక ప్రయోజనాలు



కడప (మేజర్ న్యూస్) ఎస్ కే ఆర్, ఎస్ కే ఆర్ మహిళా డిగ్రీ కళాశాల, కడప నందు డిపార్ట్మెంట్ ఆఫ్ మేథా మేటిక్స్ ఆధ్వర్యంలో కళాశాల నాన్ టీచింగ్ స్టాఫ్నకు ఈ ఆఫీసుపై వర్క్షాప్ నిర్వహించడం జరి గింది. కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి. గురివిరెడ్డి అద్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆఫీసుకి సంబంధించిన ప్రతి ఒక్కరూ ఈ ఆఫీసు పై అవగాహన పెంచుకో వాలని అన్నారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన, కె. శివాంజనయ్య ఈ ఆఫీసు వలన కలిగే ప్రయోజనాలు దాని ద్వారా బిల్లు, ఇంకా అనేక పనులు ఎలా నిర్వహించలో వివరించారు.ఇం దులో ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ బి బి. స్వరూప పాల్గొన్నారు




# రూ. 10 కోట్ల మెగా రీసెర్చ్ గ్రాంట్ పొందిన వైవియు

## పరిశోధకులకు అభినందనలు... ఆచార్య అల్లం శ్రీనివాసరావు

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయం పథకం కింద హైదరాబాద్ విశ్వ విద్యాలయంతో కలిసి గ్రాంట్ నుండి రూ. 10 కోట్లు గెలుచుకుంది. విద్యా పరిశోధనా నైపుణ్యం వైపు పయనిస్తున్న యోగి వేమన విశ్వవిద్యాలయం, అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ పార్టనర్షిప్స్ ఫర్ యాక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ పథకం కింద హైదరాబాద్ విశ్వవిద్యాలయంతో కలిసి రూ. 10 కోట్ల మెగా రీసెర్చ్ గ్రాంట్ను పొందింది. పరిశోధకులు బాగా పని చేయగల సామర్థ్యం ఉన్న సంస్థల పరిశోధన సామర్థ్యాన్ని పెంచడానికి, మెంటర్షిప్ మోడ్లో వాటిని హబ్ స్పోక్ ఫ్రేమ్వర్క్లో బాగా స్థిరపడిన అగ్రశ్రేణి పరిశోధనా సంస్థలతో జత చేయడం ద్వారా ఈ పథకాన్ని రూపొందించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం వైపు నుండి వివిధ విభాగాలలోని 27 మంది అధ్యాపకులు రోగ నిర్ధారణ, జీవక్రియ, అంటు మరియు అంటు వ్యాధుల చికిత్స వ్యాధి నిఘా యంత్రాంగంపై దృష్టి సారించే మొత్తం 22 ప్రతిపాదనలను సమర్పించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే సంవత్సరాల్లో, పరిశోధన గ్రాంట్ను విజయవంతంగా ఉపయోగించడం పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుందని, సహకార మరియు ప్రభావవంతమైన పరిశోధనలను ప్రోత్సహిస్తుందని, వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని, పరిశోధనను బెంచ్-టు-క్లినిక్కు అనువదించాలని విశ్వవిద్యాలయం ఇంక్యుబేషన్, స్టార్టప్లు మరియు వ్యవస్థాపక కార్యకలాపాలను వేగవంతం చేస్తుందని ఆయన ఆశిస్తున్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డితో పాటు, డాక్టర్ ఐ సుబ్రహ్మణ్య శర్మ, కె.వి. క్రిష్ణారెడ్డి, ప్రొఫెషనల్ ఇన్వెస్ట్ గేటర్,, ప్రొఫెసర్ ఏ జి. దాము, డీన్ ఆఫ్ సైన్సెస్,, ప్రొఫెసర్ చంద్ర ఓబుల రెడ్డి డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్లను వైస్ ఛాన్సలర్ క్రిష్ణారెడ్డి, అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక గ్రాంట్ను తీసుకురావ డానికి వారి అవిశ్రాంత కృషిని ప్రశంసించారు.

# రేపే భారీ ర్యాలీ

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు ముస్లిం జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని ముస్లిం జేఏసీ నాయకులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసనగా శనివారం ఉదయం 9:30 గంటలకు స్థానిక 1టౌన్ వద్ద నున్న ముబారక్ షాది మంజిల్ వద్ద నుండి భారీగా శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నామని వివరించారు. కావున ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంతాలలోని ప్రజాలు ముస్లింలు, లౌకిక వాదులు, ప్రజాస్వామ్య వాదులు అందరూ కులమతాలకు అతీతంగా ఈ ర్యాలీ లో స్త్రీ,పురుషులు అందరూ పాల్గొని




విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మెంబర్స్ సలీమ్, తాజుద్దీన్, హిదాయతుల్లా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం





చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని బయనపల్లి పంచాయతీలోని కొండపేట గ్రామంలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సంకల్పలో భాగంగా చేసిన పనులను స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ దేవిరెడ్డి స్వప్న, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.ఊర్మిళ దేవి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు గ్రామ పంచాయతీలో స్వచ్ఛ భారత్ అమలు తీరు, త్రాగునీరు, పరిశుభ్రత మౌలిక సదుపాయాలు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం చెన్నూరు, బయన పల్లి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించి హరిత రాయబారులతో మాట్లాడారు చెత్త నుండి సంపద తయారీ కేంద్ర నిర్వహణ పనితీరు పై అడిగి తెలుసుకున్నారు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న వ్యర్థాల నిర్వహణ తడి, పొడి చెత్త సేకరణ, వర్మీ కంపోస్టు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతలను కూడా పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్రానికి నివేదిక పంప నున్నారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాజలక్ష్మి,జెడ్పి సిఈఓ ఓబుళమ్మ,ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు,ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్,ఎంపిటిసి నాగిరెడ్డి,సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్,అర్ డబ్ల్యూ ఎస్ డిఈ శ్రీనివాసులు రెడ్డి,అర్ డబ్ల్యూ ఎస్ ఏఈ ఉమా మహేశ్వర్ రెడ్డి,ఏపీఓ శైలజ,మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,చెన్నూరు, కొండపేట కార్యదర్శులు రామ సుబ్బారెడ్డి, జగదీశ్వర రెడ్డి,ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై స్పందించండి : ఎస్ రమణ

## చెన్నూరు విద్యుత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ



చెన్నూరు మేజర్ న్యూస్: విద్యుత్ సమస్యల పై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ రమణ అన్నారు.చెన్నూరులోని విద్యుత్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో సబ్‌స్టేషన్, లైన్లు, ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను,లైన్లను యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలని ఏఈని ఆదేశించారు.అనంతరం చెన్నూరులోని విద్యుత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు అవసరమైన ప్రాంతాలలో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని క్షణం కరెంటు పోయినా ప్రజలు భరించే స్థితిలో లేరని కావున లైన్ల వెంబడి తిరిగి తప్పులను గుర్తించి ముందస్తు మరమ్మత్తులు చేయాలనీ లైన్లు,ట్రాన్స్ఫార్మర్లకు అడ్డు వచ్చిన కొమ్మలను కత్తిరించుకుని అంతరాయం లేని నాణ్యమైన నిరంతరం విద్యుత్ ప్రజలకు అందించాలని ఆదేశించారు. విద్యుత్ బిల్లులు సులభతరంగా సమర్థవంతంగా చెల్లించుటకు విద్యుత్ బిల్లులకు సంబంధించి డిమాండ్ నోటీసు కింద భాగంలో క్యూఆర్ కోడ్ ఉంటుందని ఆ క్యూఆర్ కోడ్ ని ఫోన్ పే,గూగుల్ పే,పేటియం ద్వారా ఏదైనా ఇతర పేమెంట్ యాప్ల ద్వారా గాని స్కాన్ చేసిన వెంటనే బిల్లుకు సంబంధించి అమౌంటు,సంబంధిత 13 అంకెల విద్యుత్ సర్వీస్ నెంబరు యాప్ లో కనిపిస్తుందని దానిని నిర్ధారణ చేసుకొని తదుపరి పద్ధతి ద్వారా చెల్లింపు అత్యంత సులభతరంగా,సమర్థవంతంగా చేయవచ్చని ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.రైతుల విద్యుత్ సమస్యలైన ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడం,కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం వంటి తదితర పనులు పై వెంటనే స్పందించండి.వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది,అధికారులు వారితో మమేకమై వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించి సంస్థపై వారి సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని ఆదేశించారు.విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటు, విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు.పనితీరు మెరుగుపడకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో కడప డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ రామలింగారెడ్డి, జూనియర్ ఇంజినీర్ స్రవంతి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు స్ఫూర్తిదాయకం

## జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్

వేంపల్లె, మేజర్ న్యూస్: సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు అందరికీ ఆదర్శమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ నేత, దాసరి రవిశంకర్ అన్నారు.గురువారం స్థానిక వేంపల్లి పట్టణంలోని తన కార్యాలయంలో సర్వేపల్లి వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ భారత దేశానికి తొలి ఉపరాష్ట్రపతిగా తన అమూల్యమైన సేవలు అందించారని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచినమహనీయులని కొనియాడారు.సర్వేపల్లి గొప్ప తాత్విక వేత్త మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి ఎంతో సేవలు అందించారని చెప్పా రు.భారతీయులందరితో పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు ఆయనను స్మరించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జయ చంద్ర, చెన్న కృష్ణారెడ్డి, ఆదినారాయణ, వెంకటరమణ పాల్గొన్నారు.



# మండల మీట్‌ను బాయికాట్ చేసిన ఎంపీటీసీలు

ముద్దనూరు మేజర్ న్యూస్: ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల మీట్ ను కొందరు ఎంపీటీసీ సభ్యులు గురువారం బాయికాట్ చేశారు. ఎంపీటీసీలుగా ఉన్న తమకు ఒక సంవత్సరం నుంచి గౌరవ వేతనం రాలేదని ఆ కారణంగా ముద్దనూరు మండల సర్వసభ్య సమావేశాన్ని బాయ్ కాట్ చేస్తున్నట్లు మండల ఉపాధ్యక్షులు రేణుక, పుష్పలత, ముద్దనూరు1 ఎంపీటీసీ సభ్యురాలు కళావతి, ముద్దనూరు3 ఎంపీటీసీ సభ్యురాలు ఇంద్రాణి, నల్లబల్లె ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతి, పెనికలపాడు ఎంపీటీసీ సభ్యుడు ఏసేబులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. అనంతరం ముద్దనూరు ఇన్చార్జి ఎంపీడీవో అరుంధతి ఎంపీటీసీ సభ్యులతో మాట్లాడుతూ మండల సర్వ సభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు. మండల మీట్ లో ఈ విషయాల పైన చర్చించుకోవచ్చని ఎంపీటీసీ సభ్యులకు తెలపడం జరిగింది. అయితే ఎంపీటీసీ సభ్యులు మాత్రం మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి బయటకు వెళ్లారు. దీంతో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం జరగలేదు. ఎంపీటీసీ సభ్యులు మండల మీట్ ను బాయ్ కాట్ చేసిన కారణంగా మండలమీట్ జరగకుండా పోయింది.

# 21న కలెక్టరేట్ వద్ద ధర్నా



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు 10 వారాల నుండి పనులు చేసిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీ లలో ఉపాధి పని ప్రదేశంలో పరిశీలించి కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధి కూలీలు గతంలో లాగా సమ్మర్ అలివేన్సులు అమలు చేయాలని, పనిముట్లు, మజ్జిగ, నీళ్లు, రవా ణా ఖర్చులను యధావిధిగా అమలు చేయాలన్నారు. సకాలంలో వర్షాలు పడక పోవడం వలన కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 8 సంవత్సరాల నుండి పనిముట్లు వంద రోజులు పని పూర్తి చేసుకున్న కూలీలకు అమలు చేయలేదని వారు అన్నారు. ఈనెల 21వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు సుబ్బమ్మ సరోజనమ్మ, చిన్నక్క, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శేష వాహనం




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక రామేశ్వరంలోని శ్రీ రాజరాజే శ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హోమం, అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం నందు లలితా సహస్రనామ స్తోత్ర కుంకుమార్చన, దశ హారతులు అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారు శేష వాహనంపై రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలుచెల్లించని కూటమి ప్రభుత్వం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిల్ని కూటమి ప్రభుత్వం 10 నెలల పాలన కాలంలో చెల్లించని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకి దూరమవుతున్నారని పోరుమామిళ్ల లోని వైసిపి కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు .గత ప్రభుత్వంలో బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు కూటమి ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా యువత పోరు కి పిలుపునిచ్చిన అనంతరం బకాయిలు విడుదల చేసిందన్నారు. ఈ విద్యా సంవత్సరం లో 3,900 కోట్ల రూపాయలు చెల్లించా లన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. సెమిస్టర్ వారిగా ఫీజులు చెల్లించాలని విద్యార్థుల్ని కళాశాల యాజ మాన్యాలు తీవ్రఇబ్బందులు పెడుతుంటే విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. గత జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని పేర్కొన్నారు. కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామని తెలిపి ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యా ర్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పాలాజి చిన్న వెంకటస్వామి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పాలాజి చిన్న వెంకట స్వామిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి నియమించినట్లు కడప జిల్లా డిసిసి అధ్యక్షురాలు యన్.డి విజయజ్యోతి గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రకటించినట్లు వెంకటస్వామి మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి తనను జిల్లాకాంగ్రెస్ కమిటీలోకి తీసుకునందుకు సంతోషంగా ఉందన్నారు. తను పార్టీకి చేసిన సేవలను గుర్తించి కార్యదర్శిగా నియామించినందుకు పార్టీ బలోపేతానికి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లాకార్యదర్శిగా నియామించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి, జాతీయఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కి,గౌరవ అధ్యక్షురాలు సోనియా గాంధీ కి,ప్రియతమా నాయకులు రాహుల్ గాంధీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనకు పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు విజయజ్యోతికి, జమ్మలమడుగు నియోజకవర్గం కోఆర్డినేటర్ సింగం శివమోహన్ ఒడ్డికి, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.



# హౌ టు ఆర్గనైజ్ వ్యాల్యూ ఆడేడ్ సర్టిఫికెట్ కోర్స్

కడప మేజర్ న్యూస్ స్థానిక ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్ కళాశాలలో ఈరోజు సర్టిఫికెట్ కోర్స్ ని ఏ విధంగా నిర్వహించాల అన్న అంశం మీద ("హౌ టు ఆర్గనైజ్ వాల్యూ ఆడెడ్ సర్టిఫికెట్ కోర్స్") కళాశాలలో అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. గురివిరెడ్డి హాజరయ్యి ఈ ప్రోగ్రాము‌ను ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం ప్రాధాన్యతను గురించి క్లుప్తంగా వివరించారు. కళాశాల ఐ. క్యు. ఎ. సి. కోఆర్డినేటర్ డాక్టర్ సి.వి.కృష్ణవేణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. నాగముని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, ఈ ప్రోగ్రామ్ యొక్క అవసరము ఏ విధంగా నిర్వహించాలనే విషయాలను వివరించారు. ఈ ప్రోగ్రాం ఆర్గనైజర్ డాక్టర్ .ఎస్. షాజియా బేగం ప్రోగ్రాము గురించి అన్ని అంశాలను వివరించారు.ఈ అవగాహన కార్యక్రమము డిపార్ట్మెంట్ ఆఫ్ ఉర్దూ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.



## జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఊపిరి

### కొత్త కమిటీ సభ్యులకు ఆదేశాలు అందజేత

కడప మేజర్ న్యూస్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త కార్యవర్గాన్ని నియమిస్తూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలా రెడ్డి ఆమోదించిన ఆదేశాలను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి ఈరోజు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన కమిటీ సభ్యుల వివరాలు: ఉపాధ్యక్షులుగా: టీ.సుబ్రమణ్యం (వేంపల్లి) సిరాజుద్దీన్ (కడప) కె.ప్రసాద్ గౌడ్ (కడప) ప్రధాన కార్యదర్శులుగా: సయ్యద్ గౌస్ పీర్, (కడప) సులోచనమ్మ (ఎర్రగుంట్ల) వై.అచ్యుత రాజు (బద్వేలు) పి.శివరెడ్డి (కమలాపురం) లికార్యదర్శులుగా: కె.బి.ఏకాదశి రెడ్డి (పెండ్లిమర్రి మండలం) పి.చిన్న వెంకట స్వామి (జమ్మలమడుగు) ఎస్.అమరనాథ్ రెడ్డి (బి.మఠం) ఎ.యల్లయ్య (ప్రొద్దుటూరు), జి.రమేశ్ (పులివెందుల) జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సభ్యులందరూ పార్టీ పటిష్టత కోసం నిబద్ధతతో పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం సమన్వయకర్తలు ధ్రువ కుమార్ రెడ్డి,, శివ మోహన్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ సయ్యద్ ఖాజా మైనుద్దీన్, శ్యామలమ్మ, గౌరీ దేవి, స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్, హరి ప్రసాద్, పి.డి. సంజయ్ కాంత , షేక్ నీలం, సిద్ధిక్, ముబారక్, పాల్గొన్నారు

## వైవియు అభివృద్ధికి ప్రభుత్వం 100కోట్ల నిధులివ్వాలి

### ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు డిమాండ్



కడప మేజర్ న్యూస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన విశ్వ విద్యాలయం ఏర్పాటై రెండు దశబ్దాలు కావస్తున్న నిర్మాణం ఆగిపోయిన భవనాలకి నిధు లు ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, పరిశోధనల్లో, భోధనల్లో మిగతా పాత వర్సిటీలతో పాటు పోటీ పడుతున్న, సౌకర్యాల విషయం లో వెనకబడిందన్నారు. వర్సిటీ ప్రధాన పరిపాలన భవనం, మేనేజ్మెంట్ బ్లాక్ ఫ్యాకల్టీ భవనాలు ఇంకా ఇలా వర్సిటీ స్థాపించే నాటికి అప్పటి ప్లానింగ్ ప్రకారం పెండింగ్ లో వున్న అభివృద్ధి పనులకు 100కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్సిటీ లో ఉండాల్సిన కోర్స్ లు అయినా ఇంజనీరింగ్, బి. ఎడ్, ఫార్మసీ, లా కోర్స్ లు ప్రతిపధనలకే పరిమితమయ్యాయని, వెనుకబడిన కడప లాంటి ప్రాంతం లో ఏర్పాటు చేసి ఉన్నత విద్యను పేద, మధ్యతరగతి విద్యార్థిలకు చేర్చాలని డిమాండ్ చేశారు. దీనికోసం ఆర్ఎస్ఎఫ్ గా ప్రణాళికబద్ధంగా ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, వైవియు నాయకులు మహేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన మడక రామకృష్ణుడు (49) అనే వ్యక్తి, వ్యవసాయంలో అప్పులు చేసుకొని, ఆ అప్పులు తీర్చలేక, బ్రతుకు మీద మనస్తాపం చెంది, గ్రామ సమీపంలోని పొలంలో ఉన్న వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినట్లు, మృతుని భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు.

## నేడు ముద్దనూరు మండలం మీట్

ముద్దనూరు మేజర్ న్యూస్: నేటి ఉదయం 10 గంటలకు ముద్దనూరు మండల సర్వసభ్య సమావేశాన్ని, స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో నిర్వహించడం జరుగుతుందని ముద్దనూరు ఇన్చార్జ్ ఎంపీడీవో అరుంధతి తెలిపారు. గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేని కారణంగా వాయిదా వేసి నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు.




## రాజ్యాంగం అంటే రిజర్వేషన్లు కాదు.. ప్రజలందరి హక్కులు

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ రాజ్యాంగం అంటే రిజర్వేషన్లు కాదు ప్రజలందరి స్వేచ్ఛ సమానత్వ హక్కులు అని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు ఉద్ఘాటించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగజ్జీవన్ రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల సందర్భంగా విశ్వ విద్యాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత వైవీయూ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు, ప్రిన్సిపల్ ఎస్ రఘునాథ్ రెడ్డి, రిజిస్టర్ పి పద్మ, అధ్యాపకులు విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విశ్వవిద్యాలయం, పులివెందుల కడప ప్రధాన రహదారిలో డప్పుల మధ్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీపతి రాముడు కీలకోపన్యాసం చేశారు. ప్రస్తుత సమాజం లో పెద్ద కులం అనుకునే వాళ్లంతా పెద్ద రోగంతో, మానసిక వ్యాధితో ఉన్నట్లుగా భావించవచ్చు అన్నారు. సౌత్ ఏషియాలోనే అంబేద్కర్ గొప్ప మేధావి అని, గొప్ప విద్యావంతుడని గాంధీ కొనియాడిన విషయాన్ని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఒక్కరే రాశారని ఆధారాలతో వివరించారు. ఆచార్య పి పద్మ మాట్లాడుతూ కుల నిర్మూలన జరగాలని ఆకాంక్షించారు. విద్యార్థి చేసే దరఖాస్తులలో కులం ప్రస్తావన ఉండ కూడదని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ అసోసియేషన్ అధ్యక్షులు ఆచార్య కే ఎస్ వి కృష్ణారావు, డాక్టర్ బి గంగయ్య, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ సభ్యులు డాక్టర్ గణేష్ నాయక్, డాక్టర్ మమత కుమారి, డాక్టర్ పివి వర ప్రభాకర్, ఆచార్య వై సుబ్బరాయుడు, డా.సతీష్ బాబు అధ్యాపకులు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి దరఖాస్తులు

చాపాడు మేజర్ న్యూస్ చాపాడు మండల పరిధిలోని ఎస్సీ కులము నకు చెందినవారు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025- 2026వ సంవత్సరమునకు సంబంధించి స్వయం ఉపాధి కొరకు అనేక రకాల పథకాలకు సంబంధించి 30యూనిట్లు చాపాడు మండలానికి కేటాయించినట్లు ఎంపీడీవో వీర కిషోర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. 30 యూనిట్ల గాను 1కోటి 22 లక్షల 60వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 68 లక్షల 93వేలు బ్యాంకు లోన్ అందించగా, 47 లక్షల 54 వేల రూపాయలు సబ్సిడీ పొందుతా రన్నారు. కావున మండల పరిధిలోని ఎస్సీ కులానికి సంబంధించిన వాళ్ళు %https//apobmms.apcfss.in% వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకుని ఆ నమోదు పత్రము జిరాక్స్ కాపీని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించవలసినదిగా తెలియజేశారు. ఎంపీడీవో వీర కిషోర్ తెలియజేశారు.



## వేలంపాట ద్వారా రూ 5.84 లక్షల ఆదాయం

రాజుపాళెం,మేజర్ న్యూస్: అతి పురాతన వెల్లాల దేవస్థానానికి సంబంధించిన భూములకౌలు,భక్తులు సమర్పించిన వస్తువులకు గురువారం నిర్వహించిన వేలంపాటలో రూ5,84,100 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె.విరమణ తెలిపారు ఆలయ ఆవరణంలోని శ్రీ సంజీవరాయ స్వామి కళ్యాణ మండపంలో దేవదాయ శాఖ ప్రొద్దుటూరు డివిజన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఈ వేలం పాట నిర్వహించామన్నారు శ్రీ చెన్నకేశవ సంజీవరాయ శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానములకు సంబంధించిన భూములు 69.10 ఎకరములకు గాను కౌలుకు వేలంపాట నిర్వహించగా రూ5,59,600 లక్షల ఆదాయం వచ్చిందన్నారు వెల్లాల పొలంలోని11.29 ఎకరాలకు సరైన ధర రాకపోవడంతో ఆ భూముల వేలం వాయిదా వేశామన్నారు భక్తులు సమర్పించిన వస్తువులకు నిర్వహించిన వేలంపాటలో పెసర బేడలతో కూడిన బియ్యానికి రూ24,500 వేలు ఆదాయం వచ్చిందన్నారు బెల్లము,పెసర బేడలు,సోనా మసూరి బియ్యము,శనగలు స్వామివారికి సమర్పించిన పంచలు,పెద్ద పంచలు అమ్మవారి చీరలకు సరైన ధర రాకపోవడంతో వేలం పాటవాయిదా వేశామన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ భూపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఫామ్ పాండ్ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో

సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలంలోని లోమడ గ్రామంలో ఎంపీడీవో ఫామ్ పాండ్ పనులను గురువారం పర్యవేక్షించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ ఫాంపాండ్ పనులను నాణ్యతగా చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తులు

అట్లూరు, మేజర్ న్యూస్: తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని తాపత్రయ పడుతుంటారు కానీ ప్రస్తుత రోజుల్లో ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులు తారా స్థాయికి చేరుకున్న నేపథ్యంలో తల్లిదండ్రుల ఆశలను నిజం చేయడా నికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు కేటాయించి చాలని వారికి ఉచిత విద్యను అందించేందుకు నోటిఫికేషన్ జారీ చేసిందని అట్లూరు మండల ఎంఈఓ విలియం రాజు ఒక ప్రకటనలో తెలిపారు 2025 - 26 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి ప్రవేశాలకు ఈనెల 28 నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు దరఖాస్తు చేసుకునేందుకు తమ పిల్లలకు ఐదేళ్లు నిండి ఉండాలని ఆధార్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డు, జాబ్ కార్డ్, విద్యుత్ బిల్లు, బర్త్ సర్టిఫికెట్లతో ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు

## మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిన వారిపై కేసు నమోదు

-పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల పట్టణంలోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద గురువారం మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులను బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించినట్లు నిర్ధారించారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి తెలిపారు.



## వివాహ వేడుకల్లో కడప తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి

కలసపాడు మేజర్ న్యూస్:కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పాములరి బాలిరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి పొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి బద్వేల్ తెదేపా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓబులాపురం రాజశేఖరహజరై నవ వధువులు అన్న పూర్ణిమ ప్రవీణ్ కుమార్ రెడ్డి లను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రహ్లాద రెడ్డి యువ నాయకుడు దుగ్గిరెడ్డి కలసపాడు మాజీ మండల అధ్యక్షుడు పాములరి వెంకటరెడ్డిఎల్ఐసి నారాయణరెడ్డి వెంకటేశ్వర వైన్స్ యజమాని పాలకొలను రమణారెడ్డి రాజుపాలెం యువ నాయకుడు సుబ్బారెడ్డి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు